## పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

**వచ్చే నెల 12కి విచారణ వాయిదా**

హైదరాబాద్,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు,

మిగతా1 2లో..



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి

**ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం**
**వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క**

హైదరాబాద్,అక్టోబర్7(ప్రజాజ్యోతి): ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని

మిగతా 2లో..



ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 08 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 213 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:06 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

- బస్సుపై పడిన కొండచరియలు..
- 18 మంది పర్యాటకులు మృతి..!!
- తీవ్రంగా గాయపడ్డ పలువురు
- ప్రధానమంత్రి మోదీ సంతాపం
- సీఎం సుఖ్వీందర్ సింగ్ విచారం

బిలాస్‌పూర్, అక్టోబరు7(ప్రజాజ్యోతి): హిమాచల్ ప్రదేశ్ బిలాస్‌పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 18 మంది దుర్మరణం చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం, బిలాస్‌పూర్ జిల్లాలోని ఝుండుట ప్రాంతం సమీపంలోని భల్లు వంతెన వద్ద 'సంతోషి ట్రావెల్స్'కు చెందిన బస్సు ప్రయాణిస్తుండగా, కొండ పైభాగం నుంచి అకస్మాత్తుగా పెద్ద ఎత్తున రాళ్లు, మట్టి కూలిపోయాయి. బస్సుపై నేరుగా పడటంతో వాహనం శిథిలాల కింద పూర్తిగా నలిగిపోయింది. మిగతా 12లో..



## యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు
# వెలుగులోకి తెస్తాం

- విశ్వవిద్యాలయాలు సామాజిక అవసరాల ఆవిష్కరణ కేంద్రాలు
- త్వరలో సమ్మక్క సారక్క యూనివర్సిటీని సందర్శిస్తాం
- కొత్త క్యాంపస్‌కి శంకుస్థాపన చేస్తాం: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ
- కిషన్‌రెడ్డితో కలిసి లోగోను ఆవిష్కరించిన ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ, అక్టోబరు7(ప్రజాజ్యోతి): సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని.. ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత మిగతా 2లో..

## పత్తి రైతులకు అండగా ఉంటాం

- తెలంగాణలో 80శాతం కొనుగోళ్లు
- సీసీఐ ద్వారానే నేరుగా కొంటాం
- 122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు
- కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి భేటీ



న్యూఢిల్లీ,అక్టోబరు7 (ప్రజాజ్యోతి): తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. మిగతా 2లో..



# స్టే ఇవ్వలేం..

**హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించండి**

**హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు**

**స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ, అక్టోబరు7(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం పైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనమిగతా 12లో..



## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

న్యూఢిల్లీ,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి): ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటీ మిగతా 2లో..

## ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

- తుమ్మిడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,అక్టోబరు7 (ప్రజాజ్యోతి): ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ మిగతా 12లో..

## నవీన్ యాదవ్ వైపే మొగ్గు

- అధిష్టానానికి పేరు సిఫార్సు
- పోటీ నుంచి తప్పుకున్న బొంతు



హైదరాబాద్,అక్టోబరు7 (ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మిగతా 2లో..

# బీసీ రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

**మంత్రులు అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**

**అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ**



హైదరాబాద్,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా 2లో..

## ఆర్టీసీ ఛార్జీల పెంపు
# దారుణం

- మోసాలు.. నయ వంచన..
- రేవంత్ రెడ్డి పాలన తీరిది
- ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తారు
- మాజీ మంత్రి కేటీఆర్ విమర్శ
- ప్రజలపై భారం మోపడమేనన్న కేటీఆర్
- నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం
- పెంపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన
- 9న ఛలో బస్‌భవన్‌కు బీఆర్ఎస్ పిలుపు

హైదరాబాద్,అక్టోబరు7 (ప్రజాజ్యోతి): తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ మిగతా 2లో..



## స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

**పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్**
**తగు చర్యలు తీసుకోవాలని ఈసిని ఆదేశించిన హైకోర్టు**

హైదరాబాద్,అక్టోబర్7(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ

మిగతా 12లో..

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

**తెలుగు రాష్ట్రాల్లో ఐటీ సోదాలు**

హైదరాబాద్,అక్టోబర్7(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్

మిగతా 12లో..

# పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం

**పొన్నం, అడ్లూరి మధ్య వ్యవహారం**

- సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పీసీసీ చీఫ్
- కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి
- పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి: మంత్రి అడ్లూరి

హైదరాబాద్,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన మిగతా 2లో..



# సంపాదకీయం

## న్యాయమూర్తులపై పని ఒత్తిడి!

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేందప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవాయి వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డును సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల (శ్రీ1.2 మిలియన్లు) బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకోనున్నారు. ఇప్పటికే తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు




సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

# యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తెస్తాం

మొదటిపేజీ తరువాయి..

విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని ధర్మేంద్ర ప్రదాన్ చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషలను మెరుగు పరచవచ్చని వెల్లడించారు. తెలంగాణలోని %బూజుఖ% ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష.. విద్యా సమానత్వం, గిరిజన సాధికారత, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నెరవేర్పు పట్ల అచంచలమైన నిబద్ధతను చూపిస్తుందని ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు సామాజిక అవసరాలను తీర్చడానికి ఆవిష్కరణ కేంద్రాలుగా ఉండాలన్నారు. త్వరలో సమ్మక్క సారక్క యూనివర్సిటీని సందర్శించి..కొత్త క్యాంపస్ కి శంకుస్థాపన చేస్తానని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో మధ్యలో సమ్మక్క సారక్కల పసుపు బొమ్మలను ఏర్పాటుచేశారు. సమ్మక్క, సారక్క దేవతల కుంకుమను సూచించేలా మధ్యలో ఎర్రటి సూర్యుడి బొమ్మతో లోగోను రూపొందించారు. ప్రశాంతమైన ఆధ్యాత్మిక కోణాన్ని జోడించే పీఠాలపై ఉన్న దైవిక ద్వయం.. గద్దెల చిహ్నాలను ఏర్పాటుచేశారు. గిరిజన దుస్తులు, సౌందర్యానికి అంతర్భాగంగా నెమలి ఈకలు ఏర్పాటుచేశారు. సాంస్కృతిక గౌరవం, ధైర్యం, సంప్రదాయాన్ని సూచించే రెండు కోణాల జంతువుల కొమ్ములతో కూడిన కిరీటాన్ని ఏర్పాటుచేశారు. ఈ లోగో గిరిజన సంస్కృతికి అద్దం పడుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరించారు. సమ్మక్క సారక్క యూనివర్సిటీ గిరిజన సంస్కృత వారసత్వాన్ని అందించడంతోపాటు.. జ్ఞానానికి కేంద్రంగా.. విద్యా నైపుణ్యానికి ఒక దీపస్తంభంగా మారుతుందని పేర్కొన్నారు.

## పత్తి రైతులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు




చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.కాగా..పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జౌలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు.

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం



మొదటిపేజీ తరువాయి..

రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్లు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.

స్థానిక సంస్థలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌పై తీవ్ర కోపంతో ఉన్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను తిప్పికొట్టడం ఖాయం అని జోష్యం చెప్పారు. బస్సు చార్జీల పెంపు, ఆర్టీసీ ప్రైవేటీకరణ యత్నాలపై రేవంత్ రెడ్డిని నిలదీశారు. భార్యకు ఫ్రీ బస్సు ఇచ్చి, భర్తకు డబుల్ రేటు, పిల్లల బస్ పాస్‌ల ఛార్జీలు పెంచడం కాంగ్రెస్ మోసం అని తెలిపారు.

ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడమే రేవంత్ రెడ్డి 'ఇన్నోవేటివ్ థింకింగ్' అని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలైనా ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ప్రకటించారు.

ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. 22 నెలల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి చేసిన మోసం ప్రజలందరికీ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలకు ఇంకా బాగా అర్థమైందని తెలిపారు.

## పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

## కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు.

## నవీన్ యాదవ్ వైపే మొగ్గు

మొదటిపేజీ తరువాయి..

మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

## కొమరం భీమ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్**



**ఖానాపూర్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :** పోరాట యోధుడు అమరుడు కొమరం భీమ్ ను ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు. తెలంగాణ ఆదివాసి ముద్దుబిడ్డ కొమురం భీమ్ వర్ధతి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసి హక్కుల కోసంఅలుపెరగని పోరాటం చేసిన జల్ జంగల్ నినాదం చేసిన సృష్టికర్త కొమరం భీం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి జిల్లా ఉపద్యాక్షులు గడ్డం రవీందర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, నాయకులు పిట్టల బుమన్న, ఎనగందుల నారాయణ, దానిపెల్లి సుధాకర్ అడిదెల మహేష్ ఏనుగందులరవి బిరుకుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో వైద్యునికి సన్మానం



**ఖానాపూర్ అక్టోబర్7(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ నివాసి ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉన్నత సేవలందించి ఉత్తమ వైద్యునిగా ఇప్పటికి ఎన్నో జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు పొందారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎండీ వైద్యుని అవార్డుసైతం సాధించి కోర్టు వ్యవహారాల్లో మంచి సేవలందించి అందరి మన్ననలుపొందారు సందర్భంగా డా.వేణుగోపాలకృష్ణ ను నిర్మల్ కోర్టు ఆవరణలో ఘనంగా సన్మానించారుఇందులో అడ్వకేట్ రామణాగౌడ్ మహేందర్ గంగాధర్ అంజాద్ అమీర్ సోహెల్ షేక్ నరేందర్ రమణారావు తొపాటు పోలీస్ సిబ్బంది ముత్యం వినోద్ భాస్కర్ డా.వేణుగోపాలకృష్ణ ను అభినందించారు.

## ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటోమైసిన్



**లక్ష్మణ చాంద, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** మండలంలోని వడ్యాల్ గ్రామంలో మంగళ వారం రోజున ఎంఈఓ మౌనిక రైతుల వద్దకు వెళ్లి వారి వరి పొలాలను సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కోసం తప్పక రైతులు 15 లీటర్ల ట్యాంకుకు 45 గ్రాముల సిఓసి 3 గ్రాముల లాంటో మైసిన్ కలిపి స్ప్రే చేయాలని ఏఈఓ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్యాల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి సన్మానం



**జన్నారం, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** మండలంలోని రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి గౌరవ అధ్యక్షుడు పులిశెట్టి నాగేష్ భాగ్యలక్ష్మి ల కూతురు పులిశెట్టి అశ్రుత ఎంబిబిఎస్ సీట్ సాధించిన సందర్భంగా మంగళవారం రోజున రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో గల్ఫ్ కార్మికులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించడం కోసం ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. ఎంబిబిఎస్ సీట్ సాధించిన అశ్రుత భవిష్యత్తులో మంచి వైద్యురాలుగా పేరుగాంచి నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సేపూరి గోపాల్, ఉప్పు భూమారెడ్డి, కందుల సత్తయ్య, నాగేష్ పాల్గొన్నారు.

## భారీగా తరలి వచ్చిన భక్తులు



**దండేపల్లి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు.

ఆలయ ప్రాంగణం భక్తులతోకి కిటకిటలాడింది. 82 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ఆశావహుల్లో ఆందోళన...ఆతృత







**నేటి తీర్పుతో మడిపడ్డ ఎన్నికల వేగిరం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నిక బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహుల్లో ఆందోళన ఆత్రుత కనిపిస్తుంది. చాలా రోజులుగా ఎన్నికల కోసం వేచి చేస్తున్నా అభ్యర్థులు నోటిఫికేషన్ వెలబడంతో తమ కల ఫలిస్తదని సంబరపడ్డారు. కాని 48 శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కోర్టుకు వెళ్లడంతో మళ్లి ఉత్కంఠకు తెర లేపింది. ఈ రోజు సంబంధిత కేసు తుది తీర్పు వుండడంతో అభ్యర్థుల్లో ఫలితం ఏ కానుందోనని టెన్షన్ నెలకొంది. ఇప్పటికే ఒక మారు తమవారు అనుకున్న వారందరిని మందలించి మచ్చిక చేసుకునే పని పూర్తి చేశారు. టికెట్టు తనదేనని పార్టీ అభిమానులకు గెలుపు కోసం కృషి చేయాలంటు మద్దతు కోరారు. జిల్లాలో ఎన్నికల వేడి గ్రామాలను తాకింది. ఆయా పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను సేకరించి గెలుపు కోసం ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. మండలాల వారిగా బలమైన అభ్యర్థుల జాబితాలను పరిశీలించి మండలాధ్యక్షులుగా నిలవాలంటే ఎలాంటి సవాళ్లను అధిగమించాలో విశ్లేషిస్తున్నారు. తమ పరిధిలోని ఒటర్లను తమ చెయి జారకుండా జాగ్రత్త పడాల్సిన వ్యూహాలు రచిస్తున్నారు. కోర్టు తీర్పు అభ్యర్థుల పనులను మరింత వేగిరం చేయనుంది.

# ఏటీసీను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- ఏటీసీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ కుమార్ దీపక్**





**జన్నారం, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ సమీపంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏ. టి.సి) ను మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, ఏటీసీలో ఏర్పాటుచేసిన అధునాతన పరికరాలను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక వృత్తి విద్యను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించడా నికి ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని,వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ఇప్పుడు టెక్నాలజీ పూర్తిగా మారిపోయిందని, అన్ని రంగాల్లోనూ మార్పులు వచ్చాయని, ఇప్పుడున్న పారిశ్రామిక అవసరాలకు తగ్గ పరి జ్ఞానాలను యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతా యని ఆయన పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే ఐటీఐల్లో ఏటీసీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఏటీసీలో ప్రవేశాలకు కృషిచేసిన ప్రిన్సిపల్ రాములుని అభినందించారు. అనంతరం కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్మీడియట్ కొరకు అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాములు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం,సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. - కమీషనరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**





**మంచిర్యాల, 7, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మానవత్వం,సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మహానుభావుడు మహర్షి వాల్మీకని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., కొనియాడారు .రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని సీపీ అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలను మనకు బోధించిన అమృత గ్రంథం. ఆయన బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మానవత్వం, సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి అన్నారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సూపరింటెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్ కుమార్, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదు

**ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్**





**జన్నారం, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో జన్నారం మండలంలో గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో బి.ఆర్.ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వెళ్ళి ఓట్లు అడిగే పరిస్థితి లేదని అన్నారు. ఒక యూరియా బస్తా ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రైతులకు సమయానికి యూరియా ఇవ్వని ప్రభుత్వం ప్రజలకు ఏమి న్యాయం చేస్తుందని, రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాల గెలుపుకై పనిచేయాలనీ సూచించారు. తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలోనే అటు తెలంగాన రాష్ట్రం ఇటు ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నరని అన్నారు. అనంతరం మండలంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కొమురం భీం వర్ధంతి సందర్భంగా మండలంలోని ఇంధనపెల్లి కొమరం భీం చౌరస్తా వద్ద ఉన్న కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు నడిపించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మాజీ జెడ్పిటిసి ఎర్రచంద్రశేఖర్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్,కమ్మల విజయ ధర్మ, మున్వర్ అలీ ఖాన్,భరత్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, ముమ్మాటి సంతోష్,ఫజల్ ,శ్రీకాంత్,రవి మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగులకు పదోన్నతల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలతో నిరసన**



**మంచిర్యాల, 7, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** బీసీ ఉద్యోగులకు పదోన్నతల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు .మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేంద్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు కేవలం 15 శాతం మాత్రమే అని, రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు తొమ్మిది శాతం మాత్రమే అని ఇది బీసీలపై వివక్ష కాదా అన్నారు . కేంద్రంలో 54 లక్షల ఉద్యోగాలలో బీసీలు ఏడు లక్షల 62 వేలు మాత్రమే మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం 30 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ 15 శాతం వాటా కూడా ఇప్పటికీ లేదన్నారు . కాబట్టి ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెడితే తప్ప బీసీల ప్రాతినిధ్యం పెరగదనేది నిజమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 క్లాస్ 4-ఏ ప్రకారం జనాభా ప్రాతినిధ్యం లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని స్పష్టంగా పెట్టాలని, జనాభా నిష్పత్తిలో ప్రాతినిధ్యం లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని స్పష్టంగా తెలిపారు . జనాభా నిష్పత్తిలో ప్రాతినిధ్యం లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని పలు సందర్భాల్లో కోర్టులు తీర్పులు చెప్పాయని, అలాగే నాచప్పన్ కమిషన్ మండల కమిషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిషన్ ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేశాయని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీలకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం ఇది బీసీలపై వివక్ష కాదా అని అడుగుతున్నామన్నారు. ఇప్పటికైనా రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 క్లాస్ 4-ఏను అమలు చేసి బిసి ఉద్యోగులకు పదోన్నతల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు తుల మధుసూదన్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నెల నర్సయ్య ,గజ్జల్లి వెంకటయ్య, శాకాపురి భీమ్సేన్, కీర్తి బిక్షపతి, అంకం సతీష్ ,పంపరి వేణుగోపాల్, వేముల అశోక్,శెట్టిపల్లి గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో దొంగతనాలపై పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు

**గ్రామంలో రాత్రిపూట ప్రజల జాగా ధైర్యం చెప్పి, భరోసా కల్పించిన పోలీసులు**




**నిర్మల్ అక్టోబర్ 07(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని బాసర గ్రామంలో ఇటీవల దొంగతనాల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు రాత్రి పూట కాలనీలో కూర్చొని జాగారం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా ఇంచార్జి ఎస్‌హెచ్‌ఓ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాత్రి సమయంలో స్వయంగా గ్రామానికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు.గ్రామస్తులకు ధైర్యం చెప్పిన భైంసా ఇంచార్జి ఎస్‌హెచ్‌ఓ సాయి కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. దొంగలను త్వరలోనే పట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో పర్గత్ దివస్

**- పవిత్ర రామాయణ మహాకవ్యంతో ధర్మ మార్గం**
**- వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**
**- వాల్మీకి గారి జీవితం..ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ**
**- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**





**నిర్మల్, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా జిల్లా కేంద్రంలోని ప్రధాన పోలీసు కార్యాలయంలో నేడు పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఆయన చూపిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను ప్రతిఒక్కరు తమ జీవితంలో ఆచరించాలి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ ఓ యూనస్ అలీ, ఆర్ఐలు, ఆర్ ఎస్ఐలు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి) :** మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంచి పౌష్టికాహారం తీసుకోవాలి - సిడిపిఓ శ్రీలత



**ఖానాపూర్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** గర్భిణీ స్త్రీలు బాలింతలు మంచి పోషక ఆహారాన్ని తీసుకోవాలని భోజనాలు అంగన్వాడి కేంద్రంలో పెట్టడం జరుగుతుందని ఖానాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత అన్నారు సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం మంగళవారం సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు చేసారు అంగన్వాడి టీచర్లు తప్పకుండా ఫస్ట్ ఆహారం పట్ల శ్రద్ధ వహించి సమయం ప్రకారం నేను ప్రకారం అందించాలని సిడిపిఓ మున్సిపల్ కమిషనర్లు కోరారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత అంగన్వాడి టీచర్లు సరోజ మమత మున్సిపల్ సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ పట్టణంలో భారీ చోరీ

– ఐదు తులాల బంగారం, లక్ష రూపాయల నగదు ఎత్తుకెళ్లిన దుండగులు





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని న్యూ మారుతి నగర్ కాలనీలో ఇంటికి వేసిన తాళం విరగొట్టి బీరువాలో ఉంచిన ఐదున్నర తులాల బంగారం, లక్ష రూపాయల నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం మధ్య రాత్రి చోరీ చేసిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడు వాకిటి సంతోష్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం అత్తగారింటికి వెళ్లగా ఈరోజు సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ప్రధాన ద్వారం తలుపులకు వేసిన తాళం విరగొట్టి ఉండగా ఇంట్లో కెళ్లి చూడగా బీరువా తలుపు తెరిచి బట్టల చిందరవందరగా పడేసి పర్సుల్లో ఉన్న నాల్గు తులాల లాంగ్ చైను తులంనరా నేక్లెస్ లక్ష నగదును ఎత్తుకెళ్లారని. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తనిఖీ చేసి వెళ్లారు.

## రాము గౌడ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి



**అడ్డాకుల, అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి )** వనపర్తి నియోజకవర్గంలో అడ్డాకుల మండలము చిన్నమునగల్‌ఛేడ్ గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడుహో రాము గౌడ్ గుండెపోటుతోహో సోమవారం సాయంత్రం మృతి చెందారు.హో స్థానిక గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారంహోతెలుసుకున్న మాజీ మంత్రి హో నిరంజన్ రెడ్డి రాము గౌడ్ నివాసానికి వెళ్లి పార్థివ దేహానికిహో పూలమాల సమర్పించిహో నివాళి అర్పించారు.హో మృతునికిహో కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోహో పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షుడు వేణు యాదవ్, మాజీ ఎంపిటిసిలు గణేష్, చంద్రయ్య, నాయకులు శ్రీనివాస్ గౌడ్,హో శ్రీధర్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**అడ్డాకుల, అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రంతోపాటు పొన్నకల్ గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నకల్‌హో గ్రామ వాల్మీకి సంఘం నాయకులు కావలి రాంగోపాల్, కర్నె వెంకయ్య, కర్నె సత్యనారాయణ, మెకానిక్ యాదయ్య, కావలి పవన్, కర్నె రాజు, కర్నె బాలస్వామి, అనిల్, రమేష్, టీసీ శేఖర్, కావలి సాయిలు, కర్నె దశరథ, విజయకూర్ రెడ్డి, నాగార్జున్ రెడ్డి, మహమూద్,, కొండ జగదీశ్వర్, సత్యనారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రంజిత్ రెడ్డి, మన్నెంకొండ, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నకల్ కృష్ణయ్య, జిల్లా కోశాధికారి కర్నె సతీష్, రాష్ట్ర నాయకులు పెద్ద నర్సింహా, ఎర్ర నర్సింహా నాయుడు, పాల్గొన్నారు.

## అనారోగులకు చేయూత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కొల్లాపూర్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి.** అమరగిరి గ్రామానికి చెందిన నాగమ్మ ఆరోగ్యం బాగాలేక నిమ్స్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న అమరగిరి రాఘవేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి. హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కు ఖర్చైనటువంటి బిల్స్ నూ ముఖ్యమంత్రి సహాయ నిధులకు గతంలో దరఖాస్తు చేశారు.నేడు వారి కుటుంబ సభ్యులకి 33,000. ముఖ్యమంత్రి నారాయ నిధుల నుంచి సీఎంఆర్ చెక్కు రావడం. అమరగిరి మిద్దె రాఘవేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ రోజు కుటుంబ సభ్యుల సీఎంఆర్ చెక్కును బాధితులకు అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య ఎస్ ఆర్ సి చైర్మన్ నాగన్న గ్రామ పెద్దలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ రేసులో బిక్కుమండ్ల మనోహర్

– జెడ్పీటీసీ స్థానం మహిళకు రిజర్వ్
– అధిష్ఠానం ఎవరికి అవకాశం ఇస్తుందో? ఆశావాహుల్లో ఉత్కంఠ

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడం తో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.అచ్చంపేట మండల జడ్పిటిసి స్థానం జనరల్ మహిళా కి కేటాయించడం ద్వారా ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా జడ్పిటిసి స్థానం జర్నల్ కోటలో రిజర్వేషన్లో మహిళలకు కేటాయించడం జరిగింది. జడ్పిటిసి స్థానానికి ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరికివారు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కాగా అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన బిక్కుమండ్ల మనోహర్ జడ్పిటిసి టికెట్ ఇవ్వాలని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ వద్ద ప్రస్తావన పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ కోటలో మహిళ కేటాయించడం జరిగిందని. తద్వారా వైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. రాజకీయంగా ఎదిగే విధంగా ప్రయత్నాలు వైశ్యులకు ప్రోత్సహించాలని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో నాలుగు దశాబ్దాల పాటు పార్టీలో కొనసాగుతున్నామని కాంగ్రెస్ పార్టీ నుంచి జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే.. జడ్పిటిసి గా విజయం సాధిస్తామని బిక్కుమండ్ల మనోహర్ ఆశాభావం వ్యక్తపరిచారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ జడ్పిటిసి స్థానానికి పోటీ చేసే అవకాశాలు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆయన విజ్ఞప్తి చేశారు.



### ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గావాయ్ పై దాడి ప్రయత్నాన్ని ఖండిస్తూ
# నిరసన తెలిపిన సామాజిక కార్యకర్త మోలే మేఘరాజు



**కొల్లాపూర్ అక్టోబరు 7 ప్రజా జ్యోతి.** నిన్నటి రోజున భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఒక కేసు విచారిస్తూ ఉండగా ప్రధాన న్యాయమూర్తి.సి జె.ఐ భూషణ్ రామకృష్ణ గావాయ్ మీద జరిగిన దాడి ప్రయత్నని సామాజిక కార్యకర్త మోలే మేఘ రాజు ఖండించారు. పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసనలు వ్యక్తం చేశారు. ఒక దళిత కులానికి చెందిన వ్యక్తిగా మరియు అంబేద్కర్ వాదిగా ఆ కుర్చీలో కూర్చోవడానికి జీర్ణించుకోలేక పోతున్న సనాతన ధర్మం అంటూ చెప్పుకుంటు ఆచరణలో పాటించండి అలా చేయకుండా భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా కొంతమంది దుర్మార్గులు చేయించిన దాడిగా భావిస్తున్నాం అన్నారు.ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్ ను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,సస్పెండ్ చేసి దేశవ్యాప్తంగా ఏ కోర్టులో గాని ట్రిబ్యునల్ కోర్టు మరియు లీగల్ అథారిటీ లో ప్రాక్టీస్ చేయకుండా సస్పెండ్ చేయడాని డిమాండ్ చేస్తూ అలాగే దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై తక్షణమే చర్యలు తీసుకొని అతన్ని ఎప్పటికీ లాయర్ వృత్తికి అనర్హుడిగా ప్రకటించాలని. మళ్లీ ఇలాంటి దాడుల ఏ లాయరు చేయకూడదు అని మాట్లాడారు. చీఫ్ జస్టిస్ ల పైన జరగకుండా ఉండే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల సురేందర్,గోపు కుర్మయ్య, మూలే లాలు, ఎండీ షైక్ షా వాలి,యం తిమ్మ స్వామి, బి బాలరాజు, యం రాజు, మూలే కృష్ణయ్య, కోట్ల వెంకటస్వామి,ఆర్ నారాయణ, బత్తిని కృష్ణ, అవుట రమేష్, మరియు తదితరులవ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్




**గద్వాల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మంగళవారం గద్వాలలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ఖరీఫ్ పంటకు సంబంధించి నవంబర్ మొదటి వారం నుంచి రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 8వ,తేదీ నుంచి జిల్లాలో మొత్తం 84 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు,ధాన్యం తేమను నిర్ధారించే యంత్రాలు,గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.గత సీజన్లో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచుల కొరత,ఇతర ఇబ్బందుల వలన చాలా మంది రైతులు 15 రోజులకు పైగా తమ ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వచ్చిందని గుర్తుచేస్తూ, గత సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ దఫా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందస్తుగా కేంద్రాల వద్ద తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.రైతులు తాము పండించిన ధాన్యం తేమ లేకుండా కల్లాల వద్దే సరిగ్గా ఆరబెట్టుకొని వచ్చేలా సంబంధిత వ్యవసాయ అధికారులు సూచించాలన్నారు.కేంద్రాల వద్దకు దాన్యాన్ని తీసుకువచ్చే ముందు సంబంధిత ఏఈఓలు ధ్రువీకరించి ఇచ్చిన స్లిప్ ఆధారంగా కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని సేకరించాల్సి ఉంటుందన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సమీపంలోని మిల్లులకు చేరవేయడానికి అవసరమైన హమాలీలు, వాహనాల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం సేకరణ బాధ్యతలను ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకు అప్పగించడంతో వారు మాత్రమే నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు.కేంద్రాల వద్ద వారు కాకుండా ఇతరులు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళా సంఘాల సభ్యులకు కొనుగోలు కేంద్రాల ద్వారా మంచి కమిషన్ వస్తున్నందున వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఈసారి రూ.69 పెంచిన నేపథ్యంలో,సన్నబియ్యానికి క్వింటాలుకు రూ.2,389/– తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే మాములు బియ్యానికి క్వింటాలుకు మద్దతు ధర రూ. 2,369/– ఇవ్వడందంతో ఈ సీజన్లో జిల్లాలో 2.97 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఏ సమస్య వచ్చిన సంబంధిత అధికారులు దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తరచూ కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి తనిఖీలు చేయాలని, ధాన్యం కొనుగోలు విషయంలో నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాల ఇన్చార్జిలపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ,జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల,కో–ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, డిఆర్డిఏ ఏపీడీ శ్రీనివాస్,శిక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర జెండా యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి: సంస్మరణ సభ



**కొల్లాపూర్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి.** ఎర్రజెండ కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు యోధుడు సుధాకర్ రెడ్డి ఆయన జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదురైనా సంతోషంగా స్వీకరించి. విద్యార్థి ధశనుండి సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి.సంస్మరణ సభ ఈ నెల 8 వ తేదిన అనగ బుదవారం రోజున కొల్లాపూర్ పట్టణంలో జరుగుతుంది.ఇట్టి సభకు నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీల అగ్రనాయకులు మరియు ఎర్రజండ పార్టీల అగ్రనాయకులు హాజరౌతున్నారు. కావున ఇట్టి సభకు సుధాకర్ రెడ్డి అభిమానులు మరియు పార్టీలకు అతీతంగ హాజరు కావలసిందిగ విప్లవాభి వందనాలతో ఆహ్వానిస్తున్నాం.

# ఘనంగా శ్రీరాజరాజేశ్వరి కళ్యాణం





**గద్వాల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయం రాజవీధి నందు పట్టణ పద్మశాలి సేవ సంఘం,పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి,శ్రీ భవాని శంకర స్వామి వారి ధనుర్ లగ్న శుభ పుష్కరాంశం నందు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామపార్వతమ్మ శంకరయ్య మల్లకల్,దూడం సుమన శ్రీనివాసులు దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని అమ్మవారి కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలీలు,కుల బాంధవులు,మహిళలు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

జిల్లా ఎస్పీ డి జానకి




**మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 7 ప్రజా జ్యోతి.** మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డీ.జానకి అనంతరం ఆమె మాట్లాడుతూ మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి ఆధ్యాత్మిక గురువుగా నిలిచారు. ఆయన రామాయణాన్ని రచించి సత్యం. ధర్మం. న్యాయం. నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటి చెప్పారు అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ నిబద్ధతతో జీవించాలి అని అన్నారు. ఆయన రామాయణాన్ని రచించి సత్యం. ధర్మం. న్యాయం. నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటి చెప్పారు అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ నిబద్ధతతో జీవించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం.ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్. డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు. ఏఓ రుక్మిణి భాయి.ఎస్ బి ఇన్స్పెక్టర్ వెంకటేష్. ఆర్ఐ కృష్ణయ్య.ఆర్ఎస్ఐలు వారి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని స్టేజి 1, స్టేజి 2, మరియు పి ఓ సర్పంచ్ ఎన్నికలు మంగళవారం రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి శ్రీనివాసరావు, మండల రెవెన్యూ అధికారి వరలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు చాలా పారదర్శకంగా జరగాలి. ఈ ఎన్నికలు చాలా క్లిష్టమైనవి మరియు సున్నితమైనవి. కాబట్టి ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల విధుల్లో విజయవంతం అయ్యేటట్టు చూడాలి అని అన్నారు. అదేవిధంగా మండల రెవెన్యూ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ వస్తున్న నూతన పరిణామాలను అర్థం చేసుకొని ఈ శిక్షణ ఉంటుంది కాబట్టి శ్రద్ధగా విని అవగాహనతో ఎన్నికలు సజావుగా బాధ్యతతో నిర్వహించాల్సి అవసరం ఎంతైనా ఉంది. ఇట్టి శిక్షణ నిర్వాహకులు జయంత్ రెడ్డి, మరియు జితేందర్ గౌడ్ శిక్షణ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ నరేసింహా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు





**హన్మకొండ 07అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా భారత్ రాష్ట్ర సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. మహిళలకు, వృద్ధులకు, దివ్యాంగులకు ఇచ్చిన బాకీలు కూడా ఇవ్వలేదు. తులం బంగారం ఇస్తామన్న హామీ అమలు కాలేదు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాల హామీ కూడా మాయమైంది అని అన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ, 22 నెలలుగా దేవాదుల ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. మా ప్రభుత్వం చేసిన రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి అన్నారు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అంటేనే మోసం. రిజర్వేషన్ల విషయంలో కూడా దొంగ లెక్కలు వేశారు. తులం బంగారం, స్కూటీలు పథకాలు అన్నీ మోసపూరిత హామీలే అని విమర్శించారు. నాయకులు ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

**– బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి**





**రాయపర్తి అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల ము మైలారం గ్రామంలో మంగళవారం టిఆర్ఎస్ గ్రామ పార్టీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్న నాయకత్వంలో మైలారం గ్రామంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఆదేశాల మేరకు మంగళ వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వ ర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమా వేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఇంచార్జి కుందూరు యాదగిరి రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**– ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలి**
**– పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :** రామన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో రాయపర్తి మండల ముఖ్య నాయకులతో కలిసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైన ఈ సమావేశంలో ఎమ్మెల్యే పార్టీ తీరుపై సమీక్ష నిర్వహించి, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాత్మక మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకం. పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రతి ఒక్కరు ఒక టీమ్‌గా పనిచేయాలి. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ బలాన్ని పెంచి, అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి, అని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించండి. గ్రామీణ ప్రజల నమ్మకం గెలుచుకోవడమే మన విజయం. సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీని ఓడించే శక్తి ఎవరికీ లేదు," అని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మండలంలోని పార్టీ స్థాయి నాయకులతో చర్చించి, బూత్ కమిటీలు బలోపేతం, ఓటర్ సంప్రదింపు కార్యక్రమాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు నంగునూరు అశోక్, కృష్ణారెడ్డి కృష్ణమాచారి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వివిధ శాఖల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.సమావేశం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది.

## అండర్ 17 హ్యాండ్ బాల్ నేషనల్‌లో విజయం సాధించిన
# పైడిపల్లి విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**– విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అంతా ఇస్తాను అని హామీ ఇచ్చారు – స్పోర్ట్స్ తోపాటు చదువులో కూడా రాణించాలి ఎమ్మెల్యే నాగరాజు**







**హన్మకొండ 07 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు హైదరాబాద్ నిజాం కళాశాలలో జరిగిన అండర్ 17వ మినీ హ్యాండ్ బాల్ నేషనల్ ఛాంపియన్ షిప్ ఫర్ బాల, బాలికల పోటీలో ప్రధాన స్థానం సాధించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి విద్యార్థినీలు బోనాల హాని, జన్ను జయశ్రీ, జంగా నేహన్ నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థి విద్యార్థినీలను శాలువాలతో సత్క రించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ పిల్లలకు కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ అంతా నా సొంత నిధులతో ఇస్తానని హామీ ఇచ్చి మరింత మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా పిల్లల కష్టపడాలని అలాగే చదువులో కూడా వెనుకకు పోకుండా చదువుతో పాటు క్రీడలను కూడా సమఉజ్జిగా ఫలితాలు సాధించాలని విద్యార్థి, విద్యార్థినీలకు ఎమ్మెల్యే నాగ రాజు విజ్ఞప్తి చేశారు.అలాగే ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన కోచ్‌లు ఇట్యాల శ్రీనివాస్, జంగిలి శ్రీ వర్షా, అంజజేశ్వరీ విద్యార్థినీల తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శిభారాణి అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, బాలరాజు, రవికుమార్, చింతం పురుషోత్తం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి,బీజేపీతోనే సాధ్యం

**మండల బీజేపీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ**



**శాయంపేట అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల ఓట్లను దోచుకోవడం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డోకా కార్డ్, బాకీ కార్డ్, పేరుతో కొత్త రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయన్నారు. ప్రజల నిజమైన సమస్యలను పక్కనబెట్టి, తప్పుడు హామీలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటూ, నమ్మకాన్ని మోసం చేస్తోందన్నారు. గతంలో ఇచ్చిన రుణమాఫీ, గృహనిర్మాణం, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఉద్యోగాల వంటి వాగ్దానాల్లో ఒక్కటీ నిలబెట్టుకోలేకపోయిందని మండిపడ్డారు.ఇప్పుడు డోకా కార్డ్ పేరుతో మరోసారి ప్రజల మనసులను గెలుచుకోవడానికి కొత్త నాటకం మొదలుపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి అంటే కేవలం ఓట్లు పొందే ప్రలోభాలు మాత్రమే అని వ్యాఖ్యానించారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సరైన విధంగా వినియోగించకపోవడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల సమస్యలు కాదు, కుర్చీ రాజకీయాలే ముఖ్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజల అభివృద్ధి కన్నా కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. బాకీ కార్డ్ అనే పేరుతో మరోసారి ప్రజల నమ్మకాన్ని దోచుకోవాలని చూస్తోందని అన్నారు.రైతు, విద్యార్థి, నిరుద్యోగి, కూలి, ప్రతి వర్గం మోసపోయిందని, బీఆర్ఎస్ పాలన ప్రజా విసుగుకు దారి తీసిందని పేర్కొన్నారు. నిధుల పంపకంలో అవినీతి, ప్రాజెక్టులలో జాప్యం, స్థానిక అభివృద్ధిలో నిర్లక్ష్యం ఇవన్నీ బీఆర్ఎస్ వైఫల్యాలే అన్నారు. ప్రజల కష్టాలపై రాజకీయ లాభం పొందాలనే పార్టీ లక్ష్యం తప్ప ప్రజా సేవా దృక్పథం లేదు అని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలన అంటే అవినీతి, అసమానత, ఆడంబరమే అని వ్యాఖ్యానించారు.భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మేలు కోసం నిరంతర కృషిచేస్తుందని

**కేంద్ర ప్రభుత్వ పథకాలు :** ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పేదలకు గృహ సౌకర్యం కల్పించడానికి లక్షలాది ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి,ఉజ్వల యోజన, గ్యాస్ సబ్సిడీ ద్వారా గ్రామీణ మహిళల ఆరోగ్య భద్రత,పీఎం కిసాన్ సమ్మాన్ నిధి,ప్రతి రైతుకు సంవత్సరానికి 6,000 రూపాయలు నేరుగా అందించడం,ఆయుష్మాన్ భారత్ పేదలకు 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతి గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యవం తంగా ఉండేలా చర్యలు,డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా యువతకు ఉపాధి అవకాశాల పెంపు, దేశీయఉత్పత్తి అభివృద్ధికేంద్ర పథకాలు ప్రతి గ్రామానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు శ్రమిస్తున్నారు. తాగునీరు, రహదారులు, పాఠశాల అభివృద్ధి వంటి స్థానిక సమస్యలను గుర్తించి అధికారులకు నివేదికలు సమర్పిస్తు న్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, మహిళలకు ఆర్థిక సాధికారత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు పరిష్కరించేందుకు జనసంపర్క అభియాన్ కార్యక్రమం కొనసాగుతోంది. డోకా కార్డ్ – బాకీ కార్డ్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల దురవినీతిని నిరూపిస్తోంది.ప్రజలకు నమ్మకం, అభివృద్ధి, భద్రత కల్పించగల శక్తి ఉన్న పార్టీ ఒక్కటే భారతీయ జనతా పార్టీ బీజేపీ మాటలకే కాకుండా, పనుల ద్వారా ప్రజల విశ్వాసం గెలుచుకుంటోంది. ప్రజల మోసపూరిత కార్డుల రాజకీయాలకు తావివ్వకుండా, అభివృద్ధి కోసం కృషి చేసే భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలి అన్నారు. నిజాయితీతో కూడిన పరిపాలనకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, జిల్లా సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్ వనం దేవరాజ్, గడ్డం రమేష్ ఉప్పు రాజు, మోత్కూరి సత్యనారాయణ యువమోర్చా నాయకులు లడే శివ, కొత్తపెల్లి శ్రీకాంత్, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో బీఆర్ఎస్‌కు భారీగా ఎదురు దెబ్బ

**– 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**
**– కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడి**



**రాయపర్తి అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మంగళవారం సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా హాజరై కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే మా పార్టీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నాం. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారూ అని తెలిపారు. అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో 30 కుటుంబాలు చేరినట్లు తెలిపారు . నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న అనురాగం మాకు చాలా నచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ మాపై ఏ శ్రద్ధ చూపలేదు. అందుకే మేము బీఆర్ఎస్‌ను విడిచి, కాంగ్రెస్ పార్టీలో చేరి అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణ యించుకున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా మరియు మండల అధ్యక్షులు, రవీందర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మాజి కార్యదర్శి సుధీర్ రెడ్డి,



కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీకంచర్ల ఎల్లయ్య, మహేందర్ రెడ్డి యువకార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో ఈ చేరికలతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది.

# బీజేపీ పార్టీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు

**ఓటు చోరీపై సంతకాలు సేకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కావ్య**







**హన్మకొండ 07 అక్టోబర్ (ప్రజజ్యోతి) :** ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం కాజీపేట చౌరస్తాలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య పాల్గొన్నారు.ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఓటు చోరీ పై బూత్ స్థాయి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని, శాసన సభ ఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు.ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు.గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ,మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు,ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసీ సరైన సమాధానం చెప్పలేదు మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలి. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోంది. ఈ కార్యక్రమలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,నేషనల్ కో ఆర్డినేటర్ పులి అనిల్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ జక్కుల రవి యాదవ్,విజయశ్రీ రాజాలి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ పరిధిలో కాంగ్రెస్ భాకీ కార్డ్స్ విడుదల..

**– వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ**
**– నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుంది.**
**– తూరుకల సోమారం ఎంపీటీసీ ఎన్నికల ఇంచార్జీ మాడుగుల రాజు**





**పర్వతగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పర్వతగిరి మండలంలోని తూరు కాల సోమారం, జమల్ పురం, గోరుగుట్టతండల ఎంపీటీసీ పరిధి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్డ్సని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ఇంచార్జీ మాడుగుల రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా తూరుకల సోమారం ఎంపీటీసీ ఎన్నికల ఇంచార్జీ మాడుగుల రాజు మాట్లాడుతూ వంద రోజులలో 6 గ్యారం టీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుంది. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు అన్నారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళ లలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్‌లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డు పేరు మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల పాలనలో ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదు అన్నారు. రైతులను ,మహిళలన, యువకులను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలి. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి అన్నారు. ఈ కార్యక్రమంలో తూరుకల సోమరం, జమాల్ పురం, గొరుగుట్ట తండా, గ్రామల గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నం లక్ష్మి నారాయణ, కొల్లూరి రవి, బానోత్ దేవేందర్, మాజీ సర్పంచ్‌లు ఏర్పుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న, పిడుగు సాయిలు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, సీనియర్ నాయకులు జంగిలి బాబు, మట్టపెల్లి కమలాకర్ రావు, బానోత్ రమేశ్, బానోత్ మోహన్, బానోత్ వీరన్న, రాపాక ప్రభాకర్, రాపాక భాస్కర సోషల్ మీడియా నాయకులు రాపాక మధు, హర్షద్ పాష ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మహబూబ్నగర్, గ్రామములో గులాబీ జెండా ఎగురవేస్తాం


**– ఇంటింటికి బాకీ కార్డులు పంపిణీ**
**– మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :** మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయన్న నాయకత్వంలో మహబూబ్ నగర్ గ్రామంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలోమంగళవారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వవలిసిన కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణి చేసిన మండల పార్టీ నాయకులు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డు లను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించిన రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీసర్పంచ గారేనర్సయ్య,బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఇంచార్జి చందు లక్ష్మన్,గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కం కుమార్, మాజీ ఉప సర్పంచ్ లక్కం సురేష్, మండల పార్టీ ముఖ్య నాయకులు మల్ల రెడ్డి, ముద్రబోయిన సుధాకర్ ఉబ్బని సింహాద్రి, గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిజేఐ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**– సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక రాహుల్ నాయక్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** భారతదేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజు అని,ఒక గౌరవ ప్రదమైన స్థానంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కుతో న్యాయం ధర్మం వైపు నడుస్తున్న వ్యక్తి (చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా)సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ లాంటి గౌరవప్రద మైన వ్యక్తిపై దాడి చేయటం అనేది మా మనసును ఎంతో కలిచివేసిందని,సిజేఐపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక రాహుల్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ..ఇలాంటి దాడులు బెదిరింపులు తమ మీద ఎలాంటి ప్రభావితం చెయ్యలేవని ధైర్యంగా ప్రకటించడం అనేది యావత్ భారతదేశం అంతా తలెత్తుకోవాల్సిన మాట అని అన్నారు.సిజేఐ గవాయ్ పై దాడిచేసిన వ్యక్తిని వారి వెనకున్న శక్తులకు తగినబుద్ధి చెప్పి భవిష్యత్తులో మళ్లీ ఎవరిపై ఇలాంటిది పునరా వృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి న్యాయమూర్తులకు జ్యుడీషియల్ సేఫ్టీ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమని సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక రాహుల్ నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# భౌతిక దాడులు చేయడమే సనాతన ధర్మ విధానమా?

## బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ సూటి ప్రశ్న

నేరేడుచర్ల అక్టోబర్ 7(ప్రజా జ్యోతి): దేశంలోనే అత్యంత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సనాతన ధర్మం పేరుతో దాడి చేయడాన్ని టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ తీవ్రంగా ఖండించారు మంగళవారం నాడు నేరేడుచర్ల ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించిన సందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... సనాత ధర్మం పేరుతో జరుగుతున్న ప్రచారంపై జస్టిస్ గవాయి తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారని అది ప్రశ్నించాల్సింది ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాకేష్ కిషోర్ కాదని అందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తప్ప భౌతిక దాడులకు దిగటం సరైన



పద్ధతి కాదని భౌతిక దాడులకు దిగడమే సనాతన ధర్మం యొక్క లక్షణమా ఆయన ప్రశ్నించారు. దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తులపై కూడా కాలి బూటు తో దాడి చేయడాన్ని ఎవరు సమర్థిస్తారో బయటికి రావాలని, జస్టిస్ గావాయిపై దాడి చేయడం అంటే మొత్తం న్యాయ వ్యవస్థ పైనే దాడి చేయడం లాంటిదని, మన లౌకిక వ్యవస్థపై కూడా దాడి చేయడం మన్న విషయాన్ని భరత జాతి గమనంలో ఉంచుకోవాలని ఇది ఇంతటితో వదిలేస్తే భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ కూడ నోరు విప్పితే హత్యలు చేసే ప్రమాదం పొంచి ఉన్నదని గతంలో మహారాష్ట్రలో గోవింద పన్సారే లాంటి వాళ్ళను గౌరీ లంకేష్ లాంటి వాళ్ళని నడిబజార్లో హత్య చేసిన చరిత్ర ఆర్ఎస్ఎస్ ది మరియు విశ్వ హిందూ పరిషత్ ది అని ఆయన ఉదహరించారు. భవిష్యత్తులో ఇలాంటి అనర్థదాయక సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రస్తుత నిందితుడి మీద చట్టపరమైన చర్యలు కట్టుదిట్టగా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జిలకర్ర రామస్వామి చిలకరాజు శ్రీనివాస్ నాగేందర్ కలిమ్ మంద బిక్షం హుస్సేన్ తకెళ్ళ నాగార్జున పల్లెపంగ నాగరాజు వాస పల్లయ్య అంబటి బిక్షం కారణకర్ సయ్యద్ హుస్సేన్ ఇంజమూరి మల్లయ్య రామూర్తి శ్రీను మత్తయ్య ఉపేందర్ శ్రీనివాస్ పిడమర్తి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

మిర్యాలగూడ, అక్టోబర్ 07,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మున్సిపాలిటీలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని



ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్,సిబ్బంది పూలమాలలు వేసి పుష్పాంజలి సమర్పించారు. రామాయణం వంటి మహా గ్రంథాన్ని రచించి, మానవ జీవన విధానానికి నైతిక విలువలను, అమూల్యమైన సాహిత్యాన్ని అందజేసిన ఘనత వాల్మీకిది అని అన్నారు. అందుకే ఆయన మహర్షి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఒ శైలజ

భువనగిరి,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని 28వ వార్డులో అంగన్వాడీ సెంటర్ ను సిడిపిఒ శైలజ ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా





విద్యార్థులకు ఇచ్చే పాలు గుడ్లు,కుర్ కురే,సరిగ్గా ఇస్తున్నారో లేదో అంగన్వాడీ టీచర్ ని అడిగి తెలుసు కున్నారు.అదే విధంగా 7నెలలు దాటిన గర్భిణీ స్త్రీ ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక,మైన ఆహారాన్ని అందించాలని కాలం చెల్లిన ఆహార,పదార్థాలను వాడ రాదని,అన్నారు.అలాగే గర్భిణీలు బిడ్డ పుట్టేవరకు చాలా,జాగ్రత్తగా ఉండాలని సరైన టైం లో మందులు వాడాలని,ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గర్భిణీ లు సకాలం లో వచ్చి వారికి కావలసినవి తీసుకెళ్ళాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిడిపిఒ వెంట సూపర్వైజర్ నర్మదా,టీచర్ టీచర్, వసంత,ఆయా భారతి తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం కాలం చెల్లిందని అభిప్రాయం చెప్పిన సీజేఐ పై దాడి దారుణం

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసరడం.. తీవ్రంగా ఖండిస్తున్నాం

## విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన తుంగతుర్తి బారసోసియేషన్

తుంగతుర్తి, అక్టోబర్ 7(ప్రజాజ్యోతి):




సనాతన ధర్మం కాలం చెల్లిందని తన అభిప్రాయం చెప్పిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం దారుణమని, సనాతన ధర్మం ఎంత ప్రమాదమో ప్రజలు తెలుసుకోవాలని తుంగతుర్తి బార అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసిరిన చర్య ను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సుందర్ మాట్లాడుతూ... దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవై పై ఒక న్యాయవాది బూటు తో దాడి చేయడం సమాజానికి సిగ్గుచేటు అన్నారు. ఇది భారత రాజ్యాంగం పైనే బూటు వేయడం అన్నారు. 75 ఏళ్ల రాజ్యాంగ పాలన లో గవాయి షెడ్యూల్ కేటగిరి నుంచి రెండోసారి దేశానికి ప్రధాన న్యాయమూర్తి అయ్యారన్నారు. అది కూడా పూర్తిగా సొంత అర్హతతోనే అన్నారు. ఈ ఘటన దేశంలోని మొత్తం షెడ్యూల్ కులాలపై దాడిగా చూడాలన్నారు. రాజ్యాంగాన్ని విశ్వసించే అన్ని రాజకీయ పార్టీలు ఈ ఘటన పై ఎదుర్కొనేందుకు ఐక్యంగా



పోరాడాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పర్వీన్, జాయింట్ సెక్రెటరీ మల్లెపాక రవికుమార్, న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, తాళ్లపల్లి సత్యనారాయణ, వంగాల నాగరాజు, ఓర్సు రాజు, షేక్ వజీర్, గుగులోతు రాజారాం, పులిచెర్ల శ్రీనివాస్, బానోతు ప్రతాప్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గుండాల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి): గుండాల మండల కేంద్రంలో ఇందిరమ్మ



ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావు గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి అవి ఏ దశలలో ఉన్నాయో మండల ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరూ తమ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "ఆశ డే" లో పాల్గొని ఆశ వర్కర్లు అందరూ తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. గ్రామాల్లో పల్లె దవాఖానల్లో కూడా ఎంఎల్ఎచ్పిలు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలన్నారు.ఆశా వర్కర్లు గ్రామాల్లో ఉన్నా గర్భిణి మహిళలతో రెగ్యులర్ గా మాట్లాడుతుండాలి, ప్రతి గర్భిణి స్త్రీ సాధారణ ప్రసవాలకు,సిజేరియన్ కి గల తేడా వారికి అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. నార్మల్ డెలివరీ కి సిద్ధం చేయాలని, అప్పుడే వాళ్ళు ఆరోగ్యంగా ఉ





ంటారని అన్నారు.గ్రామంలో చేపట్టిన ఫీవర్ సర్వేలో ఏమైనా విష జ్వరాలకు మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహం వద్ద కళ్లగంతలతో బీసీ నాయకులు నిరసన

మిర్యాలగూడ, అక్టోబర్ 07,( ప్రజాజ్యోతి ): బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించక పెండింగ్లో ఉంచడం,అలాగే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు,రెడ్డి జాగృతి నాయకులు కోర్టుకు పోయి అడ్డుకునే ప్రయత్నాలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ న్యాయమైన బీసీ రిజర్వేషన్ల వాటాను అడ్డుకోవాలని రిజర్వేషన్ల వ్యతిరేకులు చూడడం సిగ్గుమాలిన చర్య అన్నారు.

60 శాతం ఉన్నటువంటి బీసీలు స్థానిక ఎన్నికలలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు కావడం ఇష్టం లేక పిడికెడు శాతం ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గానికి చెందినటువంటి మాధవరెడ్డి, గోపాల్ రెడ్డిలు బీసీల నోటికాడి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.అంతేకాకుండా అసెంబ్లీలో



చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ఆమోదించకుండా పెండింగ్లో ఉంచటం విడ్డూరంగాఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక, బీసీ యువజన నాయకులు బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, మునుకుంట్ల లక్ష్మీనారాయణ రజక, గంట రాంబాబు యాదవ్ పాల్గొన్నారు.

# భగ్గుమన్న ముస్లిం సంఘాలు

## మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజా సింగ్ పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

## జీవితం లో పోటీ చేయకుండా ఎమ్మెల్యే,మెంబర్ షిప్ క్యాన్సల్ చేయాలి

## శాశ్వతంగా జైల్లో వేయాలి

## కండిషన్ బెయిల్ కూడా మంజూరు కాకుండా చూడాలి

భువనగిరి,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి) ముస్లింల ఆరాధ్య దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు,అలైహి వస్సల్లం పై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ విద్వేషపూరిత ప్రసంగం మరియు మతపరమైన మనోభావాలను కించపరిచి నందుకు,కేసు నమోదు చేయాలని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ నాయకులు మహమ్మద్ అతహర్ మరియు ఇంతియాజ్ మాట్లాడుతూ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఒక బహిరంగ సభలో చేసిన అత్యంత రెచ్చగొట్టే మరియు కించపరిచే వ్యాఖ్య లపై అధికారిక ఫిర్యాదును



నమోదు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.రాజా సింగ్ మాట్లాడుతూమహమ్మద్ ప్రవక్త ను ఉద్దేశించి ఎవరి తండ్రయితే 1400 సంవత్స రాలుగా ముఖం దాచుకుని తిరుగుతున్నాడో,వారి పిల్లలు 'ఐ లవ్'బ్యానర్లు,పోస్టర్లతో రోడ్ల మీద తిరుగుతున్నారని మాట్లాడటం ముస్లిం సమాజాన్ని,బాధించిందని అన్నారు.ఇది మత వర్గాల మధ్య శత్రుత్వాన్ని మరియు ద్వేషాన్ని పెంచుతుందనిఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి రెచ్చగొట్టే విధంగా ఉందని అన్నారు.ఈ వీడియో మరియు,ప్రసంగం సర్క్యులేట్ కావడం వల్ల భువనగిరి టౌన్లో మరియు రాష్ట్ర వ్యాప్తంగా,ముస్లిం సమాజంలో తీవ్ర ఆగ్రహం,బాధ మరియు భయం ఏర్పడుతోంది.ఇది మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు. కావున రాజా సింగ్ పై తక్షణమే పీడీ యాక్ట్ నమోదు చేసి శాశ్వతం గా జైల్లో వేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ముస్లిం నాయకులు షరీఫ్ ఇబ్రహీం,మౌలానా ఇమాద్,రహీం అంజద్, అఫ్రోజ్, అబ్దుల్,ఫసి నాజిమ్ సల్మాన్,అల్తాఫ్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ' పొన్నం ' క్షమాపణ చెప్పాలి

## యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్

తుంగతుర్తి, అక్టోబర్ 7,(ప్రజా జ్యోతి) సహచర మంత్రి అని చూడకుండా మంత్రి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ తుంగతుర్తి మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రం లో మంగళవారం ఆయన మాట్లాడుతూ... మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అట్టి వ్యాఖ్యలు చేసిన సమయంలో



పక్కనే ఉన్న మరొక ఎస్సీ మంత్రి వివేక్ స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ఎస్సీ మంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సంవత్సర మంత్రి అని కూడా ఇంగిత జ్ఞానం లేకుండా లక్ష్మణ్ కుమారును దూషించడం దళిత సమాజాన్ని కించపరచడమేనని అన్నారు.మాదిగలు అంటే అంత చిన్న చూపా అని మంత్రి పొన్నంను ఆయన ప్రశ్నించారు. "ఆ మాటను సమర్థించుకొని ఇప్పటివరకు స్పందించకుండా ఉన్నావు అంటే నీ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

# ఆత్మీయ సహచరుడికి ఘనంగా అంతిమ వీడ్కోలు..!

## గంధం రామకృష్ణ అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

## పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

మిర్యాలగూడ, అక్టోబర్ 07,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ



అంతిమయాత్రను మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించారు. ఆత్మీయ సహచరుడికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్యే కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు ఘనంగా నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాంనగర్ ఇంటి నుండి పట్టణంలో ర్యాలీగా బయలుదేరి తాళ్లగడ్డ స్మశాన వాటికలో రామకృష్ణ పార్థివదేహానికి అంతిమ సంస్కారాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఎమ్మెల్యే అనుచరుడుగా, అందరితో ఆప్యాయంగా వ్యవహరించే రామకృష్ణను



కడసారి చూసేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి అశ్రునయనాలతో అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, క్రికెటర్ జానీ, ఆలగడప గిరి, గోదాల జానకిరామ్ రెడ్డి, బెజ్జం సాయి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వరద కాలువలో పడి ఒక్కరు మృతి





**కమ్మర్‌పల్లి అక్టోబర్ 8,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన కొమిరే రాజేందర్, వయస్సు:47 బట్టలకు బురద అంటుకోవడంతో కడుక్కోవడానికి నాగపూర్ గ్రామానికి వెళ్ళు రోడ్డులో గల వరద కాలువలో వెళ్లి కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు వరద కాలువలో పడి మునిగి చనిపోయాడని పోస్టుమార్టం కొరకు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహంను పంపనయినదని దర్యాప్తు చేస్తున్నామని కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు.

# దళారుల సిండికేట్‌కు మొక్కజొన్న రైతు బలి

- ప్రభుత్వం తొందరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు లాభం
- కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేస్తే దళారులకు లాభం



**జక్రాన్ పల్లి , అక్టోబర్ 7 , ( ప్రజా జ్యోతి )** జక్రాన్ పల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులు మొక్కజొన్న పంటను ఎక్కువ మొత్తంలో సాగు చేశారు . నాలుగు మాసాలు మొక్కజొన్న పంటను శ్రమించి చేతికి వచ్చిన తర్వాత పంటను కొనేవారు కరువయ్యారు. మార్కెట్ లో అమ్ము దామంటే గిట్టుబాటు ధర లేక దళారులు ఒక్కటై రైతులను నిండా ముంచుతూన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం , మద్దతు ధర రూ , 2400 కాగా బయట దళారులు సిండికేట్ చేసుకొని రూ , 1900 - 2000 లోపే ధర ఉండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయకపోవడంతో దళారులు కొనుగోలు చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరను అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### దళారుల
## చేతుల్లో నష్టపోతున్నాం



ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక చాలా నష్టపోతున్నాం దళారులు ఒక్కటై ధర తక్కువ పెట్టి రైతులను దోచుకుంటున్నారు మొక్కజొన్న పంటను అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నాం ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం.

రైతు : నునావత్ పవతి
గ్రామం : లక్ష్మాపూర్ తాండ

### కొనుగోలు
## కేంద్రాలు ప్రారంభించాలి



మొక్కజొన్న పంట 30 గుంటలు సాగుచేసిన దిగుబడి బాగానే వచ్చిన వర్షాల వల్ల మొక్కజొన్నను ఆరబెట్టాడానికి నానా తిప్పలు పడుతున్నాం మక్కలు అమ్ముదామంటే మార్కెట్లో రేటు లేదు మద్దతు ధర కన్నా రూ, 400 రూపాయలు తక్కువ పెడుతున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

యువరైతు: పిండి మహేష్
గ్రామం: లక్ష్మాపూర్

# బీజేపీలో చేరిక





**కమ్మర్‌పల్లి అక్టోబర్ 8,ప్రజా జ్యోతి.** బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జునరెడ్డీ ఆధ్వర్యంలో కమ్మర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగరామస్వామి దేశ ప్రధాని నరేంద్ర మోడీజీ ఎంపీ ధర్మపురి అరవింద్ పాలన పట్ల ఆకర్షితులై మంగళవారం భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఏలేటి మల్లికార్జున్ రెడ్డి కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సున్న%శీ% మోహన్ కార్యదర్శి బలరాం బీజేవైఎం అధ్యక్షులు కొత్తపల్లి గణేష్ బిజెపి నాయకులు రెంజల్ల గంగాధర్ కొత్తపల్లి అరుణ్ చింత ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.

### చీఫ్ జస్టిస్ గవాయిపై
## జరిగిన దాడికి నిరసన



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)** చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగాసోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల పూలంఘ్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టి బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొని నిరసన తెలపండ జరిగింది. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై, ష్య తో దాడి జరిపిన మతోన్మాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలమంతా ఐక్యంగా ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం, జామతే ఇస్లామిహింద్ నాయకులు షేక్ హుస్సేన్, బిసి యువజన సంగమం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, సిక్కు నాయకులు బిరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ శాఖ
## ఆధ్వర్యంలో మహాకవి జయంతి వేడుకలు

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 7. (ప్రజాజ్యోతి)** మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "మహర్షి వాల్మీకి ఆదికవి, ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, డిఎస్సీడీవో వెంకటేష్, డిఎం డబ్ల్యూ సతీష్ యాదవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, నరేష్, అశ్వాక్, జీవన్, శాంతయ్య, స్వామి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో 71 వ వన్యప్రాణుల వారోత్సవాలు



**కమ్మర్ పల్లి అక్టోబర్ 8, (ప్రజా జ్యోతి).** కమ్మర్‌పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో 71వ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అటవీ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వన్యప్రాణుల ప్రాధాన్యత,వాటి సంరక్షణ అవసరం, పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు,సెక్షన్ ఆపిసర్ పి బాపూరావు మాట్లాడుతూ, వన్యప్రాణులు ప్రకృతి సంపదకు ప్రతీకలు.అవి అటవీ జీవ వ్యవస్థలో ముఖ్యమైన భాగం.ఎవరు వన్యప్రాణులను వేటాడినా లేదా హానీ కలిగించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం, అని హెచ్చరించారు. అదే విధంగా గ్రామస్థులు వన్యప్రాణులను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని,అడవుల్లో నిప్పు పెట్టడం, వేటాడటం వంటి అక్రమ చర్యలను అరికట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరస్ట్ బీట్ ఆపిసర్ పవన్ కుమార్,బీట్ ఆపిసర్ శ్రీదేవి.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 7 వ బెటాలియన్‌లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు







**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7 వ బెటాలియన్ డిచ్పల్లి నందు కమాండెంట్ దంపతులు భవాని - సత్యనారాయణ ఆధ్వర్యంలో బెటాలియన్ ఆవరణలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి నిత్య వాహనము, వసంతోత్సవం, డోలోత్సవం, బలిహరణం ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం నందు అడిషనల్ కమాండెంట్ సిహెచ్ సాంబశివరావు దంపతులు, అసిస్టెంట్ కమాండెంట్స్ కె.పి శరత్ కుమార్, కె.పి సత్యనారాయణ, ఆర్ ఐ ఎస్, ఆర్ ఎస్ ఐ ఎస్, సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్. నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఉ ర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ అందాన్ నిజామాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29 న ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ఉ ర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్ మంగళవారం నిజామాబాద్ నగరం బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పారి పెల్లి గంగారెడ్డి, మునిపల్లి చిన్న సాయరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు





**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 7. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన మహానుభావుడు, కవిశ్రేష్ఠుడు మరియు ఆధ్యాత్మిక ప్రబోధకుడు. ఆయన సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను రామాయణంలో రచించి సమాజానికి అందించారు. వాల్మీకి బోధనలు మనకు నీతి, సమానత్వం, సత్యనిష్ఠ జీవనానికి మార్గదర్శకాలు. ఆయన చూపిన ఆచరణాత్మక మార్గంలో నడవడం, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే మహర్షి వాల్మీకి గారికి మనం నిజమైన గౌరవం నివాళి అర్పించినట్లవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో కె. లింగ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీ సంతోష్ కుమార్, శ్రీ నవీన్, శ్రీ కృష్ణ, డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### దాడి చేసిన
## వారి పై చర్యలు తీసుకోవాలి



**కమ్మర్ పల్లి అక్టోబర్ 7,ప్రజా జ్యోతి.** భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై నిన్న దాడికి యత్నించిన సుప్రీం కోర్ట్ న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి శాశ్వతంగా సభ్యత్వం రద్దు చేయాలని కమ్మర్ పల్లి మండల అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం,దేశ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడమంటే దేశ ప్రజాస్వామ్యం పై ,భారత రాజ్యాంగం పై దాడి చేయడమే,కావున తక్షణమే రాకేష్ కిషోర్ పై కేసు నమోదు కఠిన చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో మండల అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు కొంటికంటి నరేందర్ ,పాలేపు రాజేశ్వర్,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

### మద్యం సేవించి వాహనం
## నడిపిన వారికి ఐదుగురికి జైలు శిక్ష



**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం దేవునిపల్లి పోలీస్ స్టేషన్పరిధిలోనిచంద్రశేఖర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కామారెడ్డి గారి ముందు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని ప్రవేశపెట్టగా ఐదుగురికి జలుశిక్ష విధించడం జరిగింది అందరికీ ఒకరోజు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించారు అని దేవునిపల్లి పోలీస్ శాఖ అధికారులు తెలిపారు జిల్లా ఎస్పీ ఎంరాజేష్ చంద్ర ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు మద్యం సేవించి ప్రజలను గురి చేయవద్దని అన్నారు బైక్ నడిపేటప్పుడు మన ఫ్యామిలీ మెంబర్స్ని గుర్తు చేసుకోవాలన్నారు.

### ఈవీఎం గోడౌన్‌లను
## పరిశీలించిన కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 7. (ప్రజాజ్యోతి)** మంగళవారం జిల్లా



కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కేంద్రంలో గల ఎలక్షన్ గోడౌన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి సందర్శించి ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గోడౌన్లో సిసి కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూడాలని, ఇసిఐ మార్గదర్శకాలు ప్రకారం నిరంతరం బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి తప్పనిసరి పాటించాలి

– తాసీల్దార్ చంద్రశేఖర రావు




దౌల్తాబాద్,అక్టోబర్ 07: ప్రజా జ్యోతి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి, కార్యకర్త మరియు పార్టీ ప్రతినిధులు నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అధికారులు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో డబ్బు, మద్యం పంపిణీ, ప్రలోభాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో గఫూర్ ఖాద్రి, అభినయ్ ఇంచార్జీ ఎంపీవో శ్రీనివాస్, తోపాటు పోలీసు అధికారులు,రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీజేఐపై దాడి రాజ్యాంగం దాడి చేయడమే



నంగునూరు అక్టోబరు 7ప్రజా జ్యోతి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నం చేయడం రాజ్యంపై దాడి చేయడమేనని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల మనీష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు దేవర మల్లయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో దళిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి రాజ్యాంగ విధులను, భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడంతో పాటు వారి కుటుంబాన్ని భయకంపితులను చేయడం కోసం జరిపిన దాడిగా అభివర్ణించారు. ఇలాంటి ఘటనల ద్వారా రాజ్యాంగ విలువలకు, హక్కులకు, ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీల జీవించే హక్కులకు విఘాతం కలిగిస్తున్న శక్తులు ఏకంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై సుప్రీం కోర్ట్ లోనే దాడికి ప్రయత్నం చేశారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యం అయిన ఆర్టికల్ 14 కి విరుద్ధమన్నారు. డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులకు విఘాతం కలగకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దళితులు, బహుజనులు, గిరిజనులు, ముస్లింలపై దాడులు చేస్తున్న భావజాల ప్రతినిధి బి ఆర్ గవాయి పై నేరుగా సుప్రీం కోర్ట్ లోనే దాడి చేసే సాహసం చేశారని చెప్పారు. ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ముక్త కంఠంతో సీజేఐ బి ఆర్ గవాయిపై దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

– జిల్లా కలెక్టర్ హైమావతి నివాళులు





సిద్దిపేట, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి): ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర చిరస్థాయిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, అతి పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించిన మహర్షి జీవితం మనకు మార్పు, స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. వాల్మీకి ఇచ్చిన ప్రేరణతోనే అనేక మంది కవులు, రచయితలు పుట్టారు. పెద్దబాలశిక్ష వంటి పుస్తకాల ద్వారా మన సంస్కృతి, నీతి, జ్ఞానాన్ని తరతరాలకు చేరవేస్తున్నారన్నారు. నేటి తరానికి ఇటువంటి మహనీయుల చరిత్ర తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా బీసీ అధికారి సయ్యద్ రఫీతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఎన్నికల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

– జిల్లా ఎన్నికల అధికారి హైమావతి




సిద్దిపేట, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల అధికారుల రాండమైజేషన్ కార్యక్రమం మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, స్టేజ్%-%1 లో 176 అర్ఓలు , 176 ఏఅర్ఓలు, అలాగే స్టేజ్%-%2 లో 608 అర్ఓలుకి సంబంధించిన రాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేశారు. హైమావతి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాండమైజేషన్ ప్రక్రియను పూర్తిగా కంప్యూటరైజ్డ్ పద్ధతిలో నిర్వహించామన్నారు. ఈ ప్రక్రియ ద్వారా అధికారుల నియామకంలో పారదర్శకత, నిష్పక్షపాతత నిర్ధారించబడుతుందని తెలిపారు ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించనున్న అధికారులకు మాస్టర్ ట్రైనర్ మార్గదర్శకత్వంలో నిర్ణయించిన తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. అందరూ సక్రమంగా హాజరై ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈఓ రమేష్, డిపిఓ దేవకీ దేవి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఈడిఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర



సిద్దిపేట, అక్టోబర్ 07, (ప్రజాజ్యోతి) : ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర అని %u=ాహీూ% సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు మోతుకు నరేష్ కుమార్ అన్నారు .అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో %వీజుూ% రాజా ప్రభాకర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా రంగం అభివృద్ధికి ఎల్లప్పుడూ మార్గదర్శకులుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ పంజాల విద్యాసాగర్, సభ్యులు రవి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, కోటి, చిన్న, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

– తొగుట ఎస్సై రవీకాంత్ రావు

– ఘనపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు

– అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి – గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

తొగుట అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తొగుట ఎస్సై రవీకాంత్ రావు సూచించారు. మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, డ్రగ్స్ వంటి అంశాలపై తొగుట మండలం ఘనపురం పాఠశాలలో ఎస్సై రవీకాంత్ రావు తన సిబ్బందితో కలిసి మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తొగుట ఎస్ఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మహిళల రక్షణకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నిర్వహించిన సదస్సులో షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలు, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాలు, గతంలో జరిగిన నేరాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళలు గృహహింస, వరకట్నం కోసం శారీరకంగా మానసికంగా హింసించడం, స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కి, సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరస్తులు పంపే ఏ లింకులు కూడా ఓపెన్ చేయొద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, షీటీమ్ సిబ్బంది తొగుట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

– స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి – ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్




దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) త్వరలో జరగబోతున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి శ్రేణులు సత్తా చాటి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజున దుబ్బాక పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో దుబ్బాక నియోజకవర్గం బీజేపీ శ్రేణులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని , అంతేకాకుండా ప్రతి అభ్యర్థికి బిజెపి రాష్ట్ర పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో నిలబడే జెడ్పిటిసి మరియు ఎంపీటీసీ అభ్యర్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలన్నారు. అంతేకాకుండా బూత్ స్థాయి సభ్యుని నుండి మొదలుకొని జిల్లాస్థాయి నాయకులు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మండల అధ్యక్షులు మంద అనిల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ఎన్ చారి, బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి , చింత సంతోష్ కుమార్ , దిశా బోర్డు మెంబర్ సుంకోజ్ ప్రవీణ్ కుమార్, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్ ,ఎల్లారెడ్డి , బిక్షపతి , జిగిరి అమర్, రమణారెడ్డి , రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డును వెడల్పు చేయాలి

– చెరువు ఇరుపక్కల ఇనుపకంచెను ఏర్పాటు చేయాలి

– పలు అధికారులకు వినతిపత్రాలు అందజేత




దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) దుబ్బాక పట్టణం నుంచి ధర్మాజీపేట వార్డుకు వెళ్లే బీటీ రహదారి అత్యంత ఇరుకుగా మారి, వాహనదారులను ప్రమాదాల బారిన పడుతున్నారని ధర్మాజీపేట గ్రామస్తులు మంగళవారం తెలిపారు. సోమవారం రాత్రి ధర్మాజీపేటకు చెందిన లోకని వెంకటేశ్ అనే వ్యక్తి భార్య, ఇద్దరు కుమార్తెలతో ఈ రహదారిపై దుబ్బాకకు వస్తుండగా ద్విచక్రవాహనం అదుపు తప్పి, చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో చిన్న కుమార్తె వినయ నందన (9 నెలలు) అక్కడిక్కడే మృతి చెందడంతో, తల్లిదండ్రులకు తీరని గర్భశోకాన్ని మిగిల్చింది. ఈ ఘటనతో శివారులో ఉన్న చెరువు సమీపంలో ఇరుకు రహదారి వద్ద ఇరువైపులా ఇనుప కంచెతో పాటు రహదారి వెడల్పు, వేగ నియంత్రికలు, వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామానికి చెందిన భాజపా, కాంగ్రెస్, భారాస నాయకులు, గ్రామస్తులు దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేశ్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్ను కలిసి, వినతి ప్రతం సమర్పించారు.

# మాతృ మూర్తికి నివాళులర్పించిన నాయకులు



కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 07 : కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందేల్ల సామెల్ మాతృమూర్తి కొంగోడు మాజీ సర్పంచ్ సరోజినమ్మ మరణించిన విషయం తెలుసు కొని మంగళవారం కొంగోడు గ్రామానికి చేరుకొని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్, దుర్గా గౌడ్, లక్ష్మయ్య. శ్రీనివాస్ ,మండల ఎస్టీ సెల్ నాయకులు రవీందర్ .సుధాకర్. అంసానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల నర్సింలు, అప్పాజీపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫహజ్ పాషా. తదితరులు ఉన్నారు.

# హక్కులు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తాం

– డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాడే పాపారావు

– 26వ రోజు గిరిజన కాలేజీ హాస్టల్ ముందు వర్కర్ల ఆందోళన



మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 07 : హక్కులు సాధించుకునే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలంగాణ డైలీ వైజ్, కా%శీ%టినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాడే పాపారావు హెచ్చరించారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ స్కూల్స్ పనిచేస్తున్న డైలీ వైజ్, కా%శీ%టినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు మంగళవారం మెదక్ లోని గిరిజన కళాశాల హాస్టల్ ముందుచేపట్టిన సమ్మె 26వరోజుకు చేరింది. వీరిసమ్మెకు మద్దతు తెలిపి సమ్మె లో పాల్గొని మాడే పాపారావు మాట్లాడుతూ 26రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యే లను కలిసి తమ గోడు చెప్పుకున్నామని, అయినా వారిలో చలనం రావడం లేదని ఆరోపించారు.తమేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, తమకు న్యాయ బద్ధంగా ఇవ్వాల్సిన బెనిఫిట్స్ మాత్రమే అడుగు తున్నామన్నారు. 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి,జ్యోతి, పెంటమ్మ, రజిత, కిషన్, సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి
# క్రీడాపోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



హవేలీ ఘనపూర్ ( ప్రజా జ్యోతి) హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన జశ్వంత్ పదవ తరగతి విద్యార్థి ఆతియా పాతియా క్రీడా పోటీల్లో నేషనల్ ఛాంపియన్షిప్ 2025 కు ఎంపిక అయ్యాడని అక్టోబర్ చివరి వారంలో జరిగే నేషనల్ లెవెల్ ఛాంపియన్షిప్ కు కర్ణాటక వెళ్తున్నాడని, గురుకుల పాఠశాల నుండి నేషనల్ లెవెల్ ఆట పోటీలకు ఎంపికైనందుకు జశ్వంతును మరియు పిఈటి రేవంత్ ను ప్రిన్సిపాల్ సృజన అభినందించారు. ఆట పోటీలు శారీరక ఆనందంతో పాటు మానసిక స్థైర్యాన్ని అందిస్తాయని గురుకులలో ఉండే విద్యార్థులకు చదువుతోపాటు ఆట పోటీల్లో ఉత్సాహపరుస్తున్నామని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సృజన తెలిపారు. కార్యక్రమంలో ఏటిపి సంతోష్ డిప్యూటీ వార్డెన్ బుర్ర సంతోష్ మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీజెఐ బీఆర్ గవాయ్ పైదాడి చేసిన దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నా:ఖేడ్ కెవిపియస్ ఆధ్వర్యంలో నిరసన



కల్హే ర్. 7 అక్టోబర్ ప్రజా జ్యోతిసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఈ ఘటనను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా ఖండిస్తుందని కెవిపియస్ ఆధ్వర్యంలో నా:ఖేడ్ అంబేద్కర్ భవనం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతు సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడి కి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజని అత్యున్నత న్యాయస్థానాలలో కూడా మతోన్మాద మూకల దాడులు ఆగట్లేదన్నారు దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి అనేక కీలక తీర్పులు ఇచ్చే జస్టిస్ గవాయ్ దళితుడు కావడం వల్లే ఈ వివక్షకు ఒడిగడుతున్నారనిచెప్పారు అట్టడుగు వర్గాలు అత్యంత స్థానాల్లో ఉండటాన్ని మతోన్మాదముకలు జీర్ణించుకోలేవని సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తే ఎవరికైనా ఈ గతి పడుతుందంటూ న్యాయవాది రాకేష్ కిషోర్ ప్రధాన న్యాయమూర్తి పై బెదిరింపులకు పాల్పడ్డాడని చెప్పారు సనాతనధర్మం గురించి వాదించండి చర్చించండి అని జస్టిస్ గవాయి పేర్కొన్నప్పటికీ భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్య అని జస్టిస్ గవాయిపై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది కాదన్నారు అది ప్లాన్ ప్రకారం మతోన్మాద ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులని తక్షణమే ఈ దాడికి పాల్పడిన సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని అతనిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కేవీపీఎస్ కోరుతుందన్నరు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవ సమితి డివిజన్ అధ్యక్షులు యస్, నర్సింలు, కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్, గణపతి, అరుణ్, రఘు,రమేష్. శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

## మూడుచింతలపల్లిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

-మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్
- పార్టీ పటిష్టతకు కృషి చేస్తా
- నాకు బాధ్యతలు అప్పగించిన అదినాయకత్వానికి కృతజ్ఞతలు
-మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట, అక్టోబర్ 07, (ప్రజాజ్యోతి) :** మూడుచింతలపల్లిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన ఉద్దేమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ కు అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు చేరే విదంగా మున్సిపల్ అధ్యక్షుడు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పార్టీ పటిష్టతకు కృషి చేస్తా :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని తనను నియమించిన పార్టీ అధినాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రాబోయే మున్సిపల్ ఎన్నికల ముందు తనకు పార్టీ అధ్యక్ష పదవి ని నియమించడం తనకు ఒక గొప్ప అవకాశం అని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త ఎంటో చూపించాల్సిన అవశ్యకత ఉందన్నారు.మున్సిపాలిటీ అధ్యక్ష పదవిని నియమించిన ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మలిపెద్ది సుదీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ తో పాటు ఇతర అదినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి మేరకు పార్టీ పటిష్టతకు, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాజి ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవు నూతన అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తుంకి వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, నాయకులు పట్టా బాల నర్సింహా, బస్వారెడ్డి, బండి జగన్నాధం. అఖిలేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వీరేషం, లక్ష్మన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలి

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్, అక్టోబర్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్‌లోని ఇందిరానగర్ లో డ్రైయినేజీ వ్యవస్థ బ్లాక్, వర్షం పడితే రోడ్డు పై నీరునిలిచి రాకపోకలకు ఇబ్బందులు, పవర్ బోర్ మరియు హ్యాండ్‌పంప్‌లు పనిచేయకపోవడం వంటి సమస్యల పై స్థానిక ప్రజల ఫిర్యాదుల నేపథ్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా వచ్చి హెచ్ఎం డబ్ల్యు ఎస్ మరియు ఎస్ బి మేనేజర్ ప్రేమ్ కుమార్ తో కలిసి సమస్యలను విశ్లేషించి, తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైయినేజీ, నీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షపు నీరు పోయే స్టార్మ్ వాటర్ లైన్ లో పూడికను తీయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వెంటనే పవర్ బోర్, హ్యాండ్‌పంప్‌ల మరమ్మతులు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాసులు వెంకటేష్ గౌడ్, ధన్ పాల్ గౌడ్ సివరేజ్ సూపర్వైజర్ సక్రు నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాగిలాపూర్ గ్రామ ప్రజల సమస్యలు విన్న బొంగునూరి కిషోర్ రెడ్డి

త్వరిత పరిష్కారం కోసం హామీ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజాజ్యోతి) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ గాగిలాపూర్ గ్రామస్థులు రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి కలిసి తమ సమస్యలను చెప్పారు వాటికి సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను తీరుస్తాము అని గాగిలాపూర్ గ్రామస్థులకు భరోసా ఇచ్చారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** కేశంపేట మండల పరిధిలోని గుట్టలగడ్డ తండాకు చెందిన మాజీ స్కూల్ చైర్మన్ మూడవత్ లచ్చా నాయక్ కొన్ని రోజులుగా అనారోగ్యముతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బి సుందరయ్య నర్సింలు నందకుమార్ తోపాటు తండావాసులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని వీడిన కార్యకర్తలు

- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం - పార్టీ మార్గదర్శకలను అనుసరిస్తాం వై ప్రవీణ్ కుమార్ గౌడ్





**తాండూరు అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలకు చెందిన పి.శ్రీనివాస్ రెడ్డి,వై గోవింద్ రాజ్,గూడెపు శ్రీనివాస్,బంటు బీమ్ సేన్, గుండప్ప ముదిరాజ్, ఏపూరు రాములు ల నాయకత్వంలో వై ప్రవీణ్ కుమార్ గౌడ్, హనుమాన్ దేవాలయం మాజీ డైరెక్టర్లు కే నరేష్ ముదిరాజ్, బంగారు గని రాములమ్మ, ఎరుకలి రాములుల నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీని వీడిన కార్యకర్తలు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టను కాపాడే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాల్సిన అవసరం ఉంది అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు.

కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీలో చేరారు అదే నమ్మకం విశ్వాసంతో పార్టీ జెండా కింద పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్గేస్ పూర్, కోనాపూర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధుల బృందం సభ్యులు భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దారాసింగ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బంటువేణు, ఆయా గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## ఆన్ లైన్ మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు



**పరిగి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :** మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధి రూప్ ఖాన్పేట్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో శుక్రవారం విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం-181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ధశరథం, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తోపాటు షీటీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ ఆదిత్య వర్ధన్ అభినందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- పేద కుటుంబానికి చెందిన విద్యార్థిగా తాండూరు నియోజకవర్గానికే ఆదర్శం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :** గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ గురుకులలో విద్యను అభ్యసించి జాతీయస్థాయిలో జరిగిన నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచావని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంబీబీఎస్ సీట్ సాధించిన ఆదిత్య వర్ధన్ ను అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు పట్టణంలోని సాక్షి రిపోర్టర్ నర్సింలు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే విద్యార్థి కుటుంబ సభ్యులతో పాటు కామినేని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని ఆదిత్య వర్ధనను సన్మానించి అభినందించారు. వికారాబాద్ జిల్లా యాలాల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన (సాక్షి దినపత్రిక విలేకరి) నర్సిములు, పద్మ దంపతుల కుమారుడు ఆదిత్య వర్ధన్‌కు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించారు. ఇదే స్ఫూర్తితో ఎంబిబిఎస్ పూర్తి చేసి వైద్య వృత్తికే వన్నె తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దార సింగ్, శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, పట్లోళ్ల నర్సింలు, బషీరాబాద్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బస్సు ఛార్జీల పెంపు సామాన్య ప్రజలపై భారం

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ అక్టోబర్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ఆర్టిసి ప్రయాణికులకు షాకింగ్ న్యూస్ ఇచ్చింది.మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే.ఇప్పుడు సామాన్యులపై భారం వేసేందుకు రెడీ అయింది.హైదరాబాద్‌లో ఆర్టిసి బస్సుల టికెట్ ధరలు భారీగా పెంచేసింది. ఇప్పటికే బస్ పాస్, టి-24 టికెట్ ధరలను పెంచిన ప్రభుత్వం.తాజాగా నగరంలో టికెట్ ధరలను కూడా పెంచింది.మొదటి 3 స్టేజీలకు రూ.5, ఆ తర్వాత నుంచి రూ.10కి పెంచారు. దీనిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,కాలేరు వెంకటేష్,ముఠా గోపాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.దానిలో భాగంగా ఈ రోజు వారు గాంధీ భవన్ నుంచి అసెంబ్లీ వరకు బస్సులో ప్రయాణించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రయాణికులతో మాట్లాడడం జరిగింది.సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి.పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు,టీ-24 టిక్కెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతంటిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనం.రాజధాని వాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది.తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి,సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం సమంజసం కాదని అని అన్నారు.

## ప్రజాస్వామ్యానికి దొంగఓట్లు గొడ్డలి పెట్టు

- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి హేయమైన చర్య
- ఆకులమైలారంలో సంతకాల సేకరణలో పాల్గొన్న
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 07,(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న కొన్ని వర్గాల ఓట్లను బీజేపీ,ఈసీ తొలగిస్తూ కుట్రలకు పాల్పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. కందుకూరు మండలం ఆకులమైలారంలో ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సర్కార్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజ్యాంగంపై దాడి చేయటం ఈసీతో కుమ్మక్కు అయి అరుల ఓట్లను తొలగిస్తున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు.అంబేద్కర్, జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులం, మతం ఆధారంగా ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నట్లు కేఎల్ఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ హయాంలో జల్ పల్లి మున్సిపాలిటీలో వేలాది దొంగఓట్లు నమోదు చేశారని కిచ్చెన్న ఆరోపించారు.అర్హుల ఓట్లు తొలగించినా బయట వ్యక్తుల ఓట్లు నమోదు



చేసినా ఉద్యమించాలని మహేశ్వరం నియోజకవర్గం పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని అంతం చేయాలని బీజేపీ చూస్తుందని కేఎల్ఆర్ విమర్శించారు. ప్రతీ బూత్ స్థాయిలో వంద సంతకాలు పెట్టించి ఈసీకి నిరసన తెలపాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
- పూడూరు మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి
- కాంగ్రెస్ బాకీ పత్రికను విడుదల



**పరిగి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :** స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పూడూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కి, ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది అని, కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో, మీ ఓటుతో బుద్ధి చెప్పాలని మహేష్ రెడ్డి తెలిపారు. అత్యధిక స్థానాలు పరిగి నియోజకవర్గంలో గెలవబోతున్నామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు అందరూ కలిసి కట్టుగ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఆదర్శనీయుడు వాల్మీకి మహర్షి

- బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు
- యావత్ మానవజాతి గర్వించాలి
- బిజెపి జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్



**తాండూరు అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :** యావత్ ప్రపంచానికే ఆదర్శనీయుడు వాల్మీకి మహర్షి అని వికారాబాద్ జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి రూపంలో జన్మించిన వాల్మీకి మహర్షి భారతదేశానికే మరపురాని తల మాణిక్యగా ఉన్న రామాయణాన్ని రచించి నాటి నుండి నేటి వరకు చెరగని ముద్ర వేసిన మహనీయుడని అని చెప్పారు. యుగాలు, తరతరాలు ఉద్భవించిన మహోన్నత శక్తి మహర్షి అని చెప్పారు. ప్రతీ ఒక్కరు కూడ ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు హైమా రెడ్డి,యువ మోర్చా రాష్ట్ర మాజీ నాయకుడు విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకుడు సుదర్శన్ గౌడ్, తాండూర్ మండల బీజేపీ ఇంచార్జి అధ్యక్షుడు వడ్ల విజయ్ కుమార్, గోపాల్, లాలయ్య, యువ నాయకులు కుర్వ జగదీష్, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆదర్శప్రాయమైన కవి

- వాల్మీకి జయంతి వేడుకలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి, ఆధ్యాత్మిక గురువుగా నిలిచారని అన్నారు.. ఆయన రామాయణాన్ని రచించి సత్యం, ధర్మం, న్యాయం, నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటిచెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి, డిఆర్ఓ మంగీ లాల్, బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):** కొమురంభీమ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు ఆయన చిత్ర ఫటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఐడిఓసి నందు ఏర్పాటు చేసిన కొమురం భీమ్ 65వ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అరిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి, డిఆర్ఓ మంగీ లాల్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సమయపాలన పాటించని ఆర్టీసీ



**మోమిన్ పేట్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కేంద్రం నుండి సదాశివపేట వెళ్లే బస్సులు సమయపాలన పాటించని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సులు వస్తే ఒకదాని వెంట ఒకటి తర్వైనా వస్తే తర్వాత గంటన్నర వరకు బస్సులు అందుబాటులో ఉండవు అలాంటప్పుడు ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రయాణికుల ఆవేదన 20 నిమిషాలకు ఒక బస్సు వెళ్లే మార్గంలో ఒకేసారి నాలుగు బస్సులు వెళ్లడం వలన ఆర్టీసీ నష్టపోతుంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున ఆర్టీసీ యజమాన్యం సమయపాలన పాటించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు ప్రజలు.

## వాల్మీకి స్మరణ పూర్వ జన్మ సుకృతం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,అక్టోబర్ 07,ప్రజాజ్యోతి
జగిత్యాల మండలం అంతర్గం గ్రామంలో మంగళవారం రోజున పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా బోయ సంఘం లో వారి చిత్ర పటానికి పూలు వేసి





ఘన నివాళులు అర్పించి నియోజకవర్గ ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.వాల్మీకి కీర్తి ప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం.సామాన్య ప్రజలకు రామాయణం అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించిన వాల్మీకిని అందరు గుర్తుంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి భూపెల్లి శ్రీనివాస్ బోనగిరి నారాయణ నోముల శేఖర్ రెడ్డి ఎల్లల రాజిరెడ్డి కొట్టాల మల్లేశం పడిగేల స్వామి రెడ్డి శ్రీనివాస్ గౌడ్ స్వామి రెడ్డి,గంగయ్య ,కుదిదేల పెద్ద గంగారం ,చిన్న గంగారం ,భోగ రాజం ,భోగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోజాగరి పౌర్ణమి వేడుకలు


జగిత్యాల టౌన్, అక్టోబర్ 07, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ కేంద్రం లోని అరవింద నగర్ లో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కోజాగార పౌర్ణమి పురస్కరించుకొని, ఉదయం స్వామివారికి అభిషేకం అలంకరణ ఉ



త్సవమూర్తికి ఫల పంచామృత అభిషేకం అలంకరణ నిర్వహించారు. తదుపరి స్వామివారి కి అష్టోత్తర శతనామావళి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, మంత్రపుష్పం చేశారు తదుపరి స్వామివార్లకు హారతి సమర్పణ చేసి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రామేశ్వరి, ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ, ఆలయ కార్యదర్శి వీరభత్తిని శ్రీనివాస్, కొత్తపెల్లి నాగభూషణం, కొత్తపల్లి శ్రీనివాస్, అనంతుల ప్రేమ్ కుమార్, నూనె రాధా కిషన్, ఊటూరి ఉమాపతి, కేఎల్వి కృష్ణ, ఎర్ర రంజిత్ కుమార్, బట్టు అరుణ్ కుమార్, ఎలగందుల నాగభూషణం, రావికంటి రాములు, భువనగిరి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల రూరల్, అక్టోబర్ 07, ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలంలో 2025 అక్టోబర్ 08 బుధవారం రోజున 33 కెవి గొల్లపల్లి ఫీడర్ లో లైన్లకు తగిలే చెట్ల కొమ్మలు తీసివేసే క్రమంలో లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరధి లోని




లక్ష్మీపూర్, జాబితపూర్, ధర్మారం, తిమ్మాపూర్ గ్రామాల్లో ఉదయం 08.30 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని ఏఏఈ ఓ పి బి.సురేందర్ పొలాస తెలిపారు ఈ విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించగలరు అని కోరారు .

## మిరప,వంగ సంరక్షణపై రైతులకు అవగాహన

కొడిమ్యాల,అక్టోబర్ 07,(ప్రజాజ్యోతి):
రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మిరప,వంగ సంరక్షణ,కాపాస్ కిసాన్ అప్ ప్రత్తి కొనుగోలుపై శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్,డిహెచ్ఓ శ్యామ్ ప్రసాద్,వెటర్నరీ ఆఫీసర్ రాకేష్,మండల వ్యవసాయాధికారి జ్యోతి,రైతులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ తో అధిక ఆదాయం

### డిహెచ్ఓ శ్యామ్ ప్రసాద్

కొడిమ్యాల,అక్టోబర్ 07,(ప్రజాజ్యోతి):
ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని డిహెచ్ఓ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామంలో ఉద్యాన శాఖ,లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వయసున్న ఆయిల్ ఫామ్ తోటలలో పరాగసంపర్కం కోసం ఉపయోగపడే కీటకాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2022-23 సంవత్సరంలో పెట్టిన ఆయిల్ ఫామ్ తోటల నుండి దిగుబడి తీసుకోడానికి ఎలైడోబియస్ కామెరూనికస్ అనే కీటకాలను విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆయిల్ పామ్ లో ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయని,వాటిలో పరాగ సంపర్కం జరిపి పిందెలు కట్టడానికి ఈ కీటకాలు పుప్పొడిని ఆడ పూల వద్దకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని,తద్వారా పిందె కట్టే శాతం



పెరిగి నాణ్యమైన దిగుబడి 6 నెలల్లో చేతికి అందుతుందని,తద్వారా అధిక లాభాలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.19400 ఉందని,ప్రతి నెల ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయ భరత్ మాట్లాడుతూ 3 సంవత్సరాల వయసున్న అన్ని తోటలలో ఈ కీటకాలు విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్,మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఉద్యాన విస్తరణ అధికారి అనిల్,రైతులు పాల్గొన్నారు.

## సీ జే పై దాడికి యత్నించిన న్యాయవాదిని శిక్షించాలి

### కోర్టు ముందు న్యాయవాదుల నిరసన

వేములవాడ, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి):
సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై డయాస్ వద్దకు వెళ్లి షూ తీసి దాడికి ప్రయత్నించిన లాయర్ ను శిక్షించాలని నిరసిస్తూ మంగళవారం దాడికి ప్రయత్నించడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగంపై దాడి అని పేర్కొన్నారు. సీజేపై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడి సిగ్గు చేటని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా



ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్ధన్, క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ ,విద్యాసాగర్ రావు,దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్విఫ్ట్ కారు ఆర్సి బుక్, కాగితాలుపోయినవి దొరికితే ఇవ్వగలరు.

సుల్తానాబాద్, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):
సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల గ్రామానికి చెందిన కంకణాల శ్రీనివాస్ తండ్రి ఆశాలు అను నేను, సెప్టెంబర్ ఆరవ,తేదీ,2024న పూసాల గ్రామం నుండి సుల్తానాబాద్ కు బైక్ పై, వస్తుండగా, నా యొక్క స్విఫ్ట్ కారు నెంబర్ 36 హెచ్ 5453 గల ఆర్ సి కాగితాలు, దారిలో పడిపోయినవి. ఎవరికైనా, నా యొక్క పోయిన ఆర్సి కాగితాలు దొరుకుతే నాకు అప్పగించాలని నా యొక్క ప్రార్థన. నాయొక్క సెల్ నంబర్,9248018222. దయచేసి ఈ సెల్ నెంబర్కు ఫోన్ చేసి అప్పగించగలరు.

## సిజేఐ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### సుల్తానాబాద్ లో న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దుశ్చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్య అని,. ఇలాంటి ఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలంలో న్యాయవాదులపై కూడా దాడులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు . న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి



శ్రీనివాసరావు, ఒడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివ కృష్ణ, బొబ్బిలి శ్యామ్, యుగంధర్, స్నేహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీడీఏ శ్రీకారం

వేములవాడ, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి):
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం కలెక్టర్ ఎం హరిత దర్శించుకున్నారు.
కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. కలెక్టర్ కు ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిత మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
రోజు వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు.
నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజు ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.
వచ్చే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని





ఏర్పాట్లు చేయాలని సూచించారు.
సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.
భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.
ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, టెంపుల్ ఈ ఈ రాజేష్, ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్ , ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

కోరుట్ల అక్టోబర్ 07 ప్రజాజ్యోతి ప్రతినిది
హైదారాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని,వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్



చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ ముర్తాడ్ రాజశేఖర్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని 2009 నుండి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా వున్న మంచి వ్యక్తి లక్ష్మణ్ కుమార్ అని అన్నారు.గత పదిహేనేళ్లుగా ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి వుండడం అనేది ఆయనను చూసి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు నేర్చుకున్నామని తెలిపారు.ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి మీడియా సాక్షిగా లక్ష్మణ్ కుమార్, కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పురావృతమైతే పొన్నం ప్రభాకర్ ఇల్లు ముట్టడి, హుస్నాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు,ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మోర్తాడ్ రాజశేఖర్, మహేష్, చిట్యాల రాజు, తెడ్డు రాజం, శనిగారపు భరత్, రాందాస్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆటో డ్రైవర్లు ఆదర్శంగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
మహిళా ఆటో డ్రైవర్లు ఆర్థిక సాధికారత సాధించి తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






అన్నారు.దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రంలో ఎలక్ట్రిక్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ పొంది ఉపాధి పొందుతున్న మహిళలతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విభిన్న రంగాలలో రాణించాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక సాధికారత సాధించాలన్న ఉద్దేశంతో ఆటో డ్రైవింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చామని అన్నారు. అంతేకాకుండా వారికి ఉచితంగా ఆటోలు అందజేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళా ఆటో డ్రైవర్లు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. ఆటోలను కుటుంబ సభ్యులకు, ఇతరులు ఎవరికీ ఇవ్వరాదని అన్నారు. ఆటోలు కేటాయించిన మహిళలే నడుపుతూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి పాల్గొన్నారు.

## మహిళపై హత్యాయత్నం

### వ్యక్తిని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

### ఎల్లారెడ్డిపేట లో ఈ సంఘటన

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి )



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ని మెయిన్ రోడ్డు లో గల ఇంటిలో గీత అనే అమ్మాయిని కథనం ప్రకారం సిరిసిల్ల చెందిన దుండగులు చంపే ప్రయత్నం చేయగా బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు ఇద్దరూ నిందితుల నుంచి ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. గీత ఇంట్లో ఒంటరి గా ఉన్న సమయంలో దుండగులు ఈ సంఘటనకు పాల్పడ్డారని ఆమెతో ఒకరు మాట్లాడుతూ ఒకరు గొంతు నలమి ప్రయత్నం చేశారు . మహిళా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు రక్షించారని అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన ఎల్లారెడ్డిపేటలో తీవ్ర చర్చి నియంషంగా మారింది?.

## సి.జె.ఐ.పై దాడితో దేశ ఔన్నత్యంబజారున పడింది బోయినపల్లి రవి.

సత్తుపల్లి అక్టోబర్07(ప్రజా జ్యోతి)



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గౌరవ సి. జె.ఐ. గవాయిపై, ఢిల్లీలాయర్ రాకేష్ కిషోర్ బూటు విసరబోయిన సంఘటనతో దేశ ఔన్నత్యం బజారున పడిందని, ఇది న్యాయవ్యవస్థకు కళంకమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రముఖ న్యాయవాది, జిల్లా కోర్టు మాజీ సి.ఎ. ఓ బోయినపల్లి రవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ,
సి. జె.ఐ అధికార పరిధిని ఉపయోగించి ఆలాయర్ ను వెను వెంటనే జైలుకు పంప వచ్చునని, కాని, ఆయన నమ్ముకున్న బౌద్ధధర్మం ప్రకారం గొప్ప స్థితప్రజ్ఞతను కనబరచి ప్రజల మన్ననలు అందుకున్నారని, సి, జె. ఐ ను బోయినపల్లి ఘనంగా ప్రశంసించారు.

## అమెరికాలో మన వేమన శతకం బోధన

**సృజన పుస్తకాలను అందచేసిన అయ్యదేవర శేషగిరి దంపతులు.**

సత్తుపల్లి అక్టోబర్07(ప్రజా జ్యోతి)
అమెరికాలోని తెలుగు కుటుంబాల వారు తమ పిల్లలకు మాతృ భాషను బోధించే క్రమంలో వేమన శతక పద్యాలను కూడా నేర్పుతున్నారు.సత్తుపల్లి పట్టణానికి చెందిన అయ్యదేవర శేషగిరిరావు, మాదిరాజు మాలతి దంపతులు సోమవారం అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ పట్టణం నందుగల కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో సృజన సాహితీ సమాఖ్య పంపిన వేమన శతక పద్య పుస్తకాలను అందచేసారు.శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి స్థాపించిన ఈ దేవాలయంలో తెలుగు కుటుంబాల పిల్లలకు 'బాలదత్త'



కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ప్రతి ఆదివారం బాల రామాయణం,బాల భారతం వంటి పురాణాల తోపాటు మాతృభాషను కూడా నేర్పుతున్నారు. ఇందులో భాగంగా మాతృభాషకు సంబంధించిన వేమన శతకం తోపాటు బాల సాహితీవేత్త వురిమళ్ళ సునంద రాసిన తెలుగు భాషా వాచకాలను స్వచ్ఛంద శిక్షకులు దీప్తి,శరణ్యలకు అందచేసారు.విద్యార్థులకు మాతృభాషా బోధనకు ఈ పుస్తకాలను ఈ సంవత్సరం నుండి ఉపయోగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుస్తకాలను పంపిన సృజన సాహితీ సమాఖ్య,వురిమళ్ళ సునంద లకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సాయి ప్రకాష్ కౌశిక్,తెలుగు కుటుంబాల వారు పాల్గొన్నారు.

## 15వ పటాలము లో వాల్మీకి జయంతి వేడుకలు.

సత్తుపల్లి అక్టోబర్07(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని 15వ పటాలము, బి.గంగారం నందు వాల్మీకి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెటాలియన్ కమాండెంట్ పెదబాబు వాల్మీకి



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ వాల్మీకి ఆదికవిగా, ప్రపంచ ప్రసిద్ధి గాంచినా మహాకవిగా, రామాయణ మహా కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఇలాంటి గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం, భావి భారత ప్రజలకు, భవిష్యత్ తరాల వారికి వాల్మీకి యొక్క గొప్పదనాన్ని వివరించడం కోసం జయంతి ఉత్సవాని జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అదనపు దళాధిపతి ఏ. అంజయ్య , సహాయ దళాధిపతులు యస్.శ్రీధర్ రాజా, యస్.డి.రంగారెడ్డి , ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన కోట మైసమ్మ జాతర.

కారేపల్లి,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి లో కోట మైసమ్మ జాతర మంగళవారంతో ముగిసింది.ఈనెల 2వ తేదీ నుండి వారం రోజులపాటు కోట మైసమ్మ జాతర నిరంతరాయంగా జరిగింది. లక్షలాదిమంది భక్తులు తరలి రావడంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముందస్తు ప్రణాళికలు రూపొందించి జాతర సజావుగా జరిగేందుకు ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా పర్స ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు



సౌకర్యాలు కల్పించారు. ఖమ్మం రూరల్ ఏసిపి బీ.తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో 150 మంది పోలీస్ సిబ్బంది జాతరలో విధులు నిర్వహించారు.ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జాతర ముగిసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పర్స ట్రస్ట్, దేవాలయ ఛైర్మన్ పర్స పట్టాభి రామారావు,దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ ఈ. వెంకటేశ్వర్లు, కార్య నిర్వాహణాధికారి కె. వేణుగోపాలచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరజీవి కొమరం భీమ్ స్ఫూర్తితో గిరిజన సంక్షేమం వైపు అడుగులు – ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం, అక్టోబర్ 7,ప్రజాజ్యోతి :

మారుమూల గిరిజన గూడెల్లో నివసించే ఆదివాసీల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి కొమరం భీమ్ గిరిజన సమాజానికి చిరస్మరణీయ స్ఫూర్తి అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో అమరవీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం రాహుల్ మాట్లాడుతూ 1901 అక్టోబర్ 22న ఆసిఫాబాద్ తాలూకా సంకెపల్లి గ్రామంలో జన్మించిన కొమరం భీమ్, నిజాం ప్రభుత్వ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా "జల్ జంగల్ జమీన్"అంటే భూమి, అడవి, నీరు మాదే అనే నినాదంతో గిరిజన హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం సాగించారని గుర్తుచేశారు. నిజాం పాలనలో సాగిన అన్యాయాలు, సుంకాలు, దోపిడీలకు వ్యతిరేకంగా భీమ్ గొరిల్లా శైలిలో పోరాడారని తెలిపారు. అడవి జీవనాధారమని నమ్మిన ఆయన, గిరిజనుల హక్కుల కోసం చట్టాలనూ, అధికారాలనూ సవాలు చేశారని పేర్కొన్నారు. 1928 నుంచి 1940 వరకు గిరిజన ఉద్యమానికి దిక్సూచి అయిన కొమరం భీమ్, 1940 అక్టోబర్ 27న



జోడేఘాట్ అడవుల్లో జరిగిన యుద్ధంలో ఆదివాసీల పవిత్ర దినమైన ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి నాడు వీరమరణం పొందారని రాహుల్ తెలిపారు. భీమ్ తన జీవితాన్ని గిరిజన హక్కుల సాధనకే అంకితం చేశాడని, ఆయన స్ఫూర్తితో నేడు కూడా గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. "గిరిజనులు ఐటిడిఏ కార్యాలయానికి వస్తే, వారిని గౌరవంగా స్వీకరించి, వారికి లభించవలసిన పథకాలను సమర్థవంతంగా అందించడం ద్వారా భీమ్ స్ఫూర్తిని సాకారం చేద్దాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సీఓ గురుకులం అరుణ కుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎస్ఓ భాస్కర్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి రాజారావు, ఏసీఎంవో రమేష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, రిటైర్డ్ ఏసీఎంవో రమణయ్య, అలాగే ఐటిడిఏ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

టేకులపల్లి,అక్టోబర్07,ప్రజాజ్యోతి:
మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం బోడు గ్రామంలోని వాల్మీకి బోయ కులస్తులు ఘనంగా నిర్వహించారు.వాల్మీకి చిత్ర పటానికి పేద పండితులచే వాల్మీకి బోయ కులస్తులు ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ, తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది, పశ్చాత్తాపంతో సద్గుణ మార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు.మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని వారు తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు మీనుగు సురేష్,మురికి సత్యనారాయణ, క్యాగార్ల శ్రీనివాస్, మీనుగు మహేష్, మీనుగు సాయి,నల్లబోతుల సతీష్, మీనుగు సూర్యతేజ, మహిళలు గుజ్జుల వీర లక్ష్మి, మీనుగునిర్మల,మురిక శ్రీలక్ష్మి, నల్లబోతల



శ్రీనివాస్,హనుమంత్ , మీనుగు జనార్ధన్,మురికి వెంకటయ్య,జిల్లా నాయకులు మురికి వెంకన్న, మురికి మల్లికా,మురికి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జిగా ప్రొద్దుటూరి

ఇల్లెందు, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:

ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం ఇల్లందు మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావును రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జిగా మంగళవారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే నాగేశ్వరరావుకు ఈ కీలక పదవి లభించడం పట్ల ఇల్లందు ఆర్యవైశ్యులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సందర్భంగా పొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ గా తన నియామకం జీవితంలో మరో బాధ్యతతో కూడిన సవాల్ అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత గుప్తా కు, వెన్నంటి నిలిచిన ఆర్యవైశ్య సమాజానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఆర్యవైశ్యుల సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో నూతన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పొద్దుటూరి నాగేశ్వరరావుకు జిల్లా ఇంచార్జి బాధ్యతలు రావడం పట్ల అభినందనలు తెలియజేస్తూ, ఆయన సేవా తత్వం ఆర్యవైశ్య సమాజానికి మార్గదర్శకం అవుతుందని తెలిపారు.

## వాల్మీకి జయంతి వేడుకలు

ఇల్లందు, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి



చిత్రపటానికి జియం కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయులు జన్మించిన పుణ్యభూమి మన భారత భూమి అని, ఈ తరం వారు అలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ఎంతో అవసరం, తద్వారా మనం కూడా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో ప్రయాణించడం, మనం అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు. ఆలాంటి ఓ మహానీయుడు వాల్మీకి అని, హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణం అని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి నాడు వారి జయంతి కార్యక్రమాన్ని



నిర్వహించుకుంటామని తెలిపారు. ఏదేమైనా వాల్మీకి జీవితం లోకానికే ఆదర్శమని, సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన మహర్షి వాల్మీకి అని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమన్ని పండుగగా జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (సివిల్) రవికుమార్, క్వాలిటీ మేనేజర్ కే.రామదాస్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, సీనియర్ పిఓ వి.అజయ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొమరం భీంకు ఘన నివాళులు

టేకులపల్లి,అక్టోబర్07,ప్రజాజ్యోతి:
మండలంలోని బోడు గ్రామంలో కొమరం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆదివాసీ నాయకులు కుంజ సాంబయ్య, కుంజ వీరభద్రం ఆధ్వర్యంలో మంగళవారం కొమరం భీం 85 వ వర్ధంతి సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు.కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను సాధించడానికి ప్రతి గిరిజన పౌరుడు నడుం భిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం దేవసరాజు,పూనెం వెంకట్, ముడిగ హరీష్,మాడే నవీన్, రామకృష్ణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జాతరలో పోలీసు వారు సేవలు అమోఘం.

కారేపల్లి, అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ అమ్మవారిగుడి ప్రాంగణంలో దసరా పండుగ పురస్కరించుకొని ఈనెల 2వ తారీఖు నుంచి నేడు మంగళవారం వరకు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ జాతరగా నిర్వహించబడుతుంది. ఈ జాతరకు ఉమ్మడితెలుగు రాష్ట్రాల నుంచి, పక్క రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ జాతరకు వస్తారు.



ఈ జాతరలో బందోబస్తు నిమిత్తం ఖమ్మం రూరల్ ఏసిపి బి. తిరుపతి రెడ్డి సూచనల ప్రకారం సింగరేణి సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై బి. గోపి ల ఆధ్వర్యంలో సుమారు 150 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలీస్ వారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిక్షణం భక్తుల, వాహనదారుల రక్షణ కొరకు పనిచేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం జాతర సందర్భంగా కొత్తగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి వాహన దారులకు ట్రాఫిక్కు నియమ నిబంధనలను సంపూర్ణంగా అమలు చేశారు. దీనివలన ఎవరికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని జాతర చూసుకొని వారి వారి గమ్యస్థానాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు వాహనదారులు పోలీసు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు.

## చీకటి ధర్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల.

సత్తుపల్లి అక్టోబర్07(ప్రజా జ్యోతి)

పట్టణంలో గుడిపాడ్ రోడ్ లో గల చీకటి ధర్మయ్య మృతి చెంది సంవత్సరం సందర్భంగా, ఆయన సంవత్సరకానికి తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి



వెళ్లి,ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, పైడి వెంకటేశ్వరరావు, కొల్లి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, చల్లగుళ్ల కృష్ణయ్య,వినుకొండ కృష్ణ,శ్రీనివాసరావు,అజయ్ కుమార్ ,తిరుమలరావు,మండల కాంగ్రెస్ నాయకులు,తుమ్మల అభిమానులు, బంధుమిత్రులు ఉన్నారు.

## వేద పండితుడి కుటుంబానికి నిత్యవసర వస్తువుల వితరణ.

కారేపల్లి, అక్టోబర్ 7, ప్రజా జ్యోతి :
సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితులు పంతంగి మాధవ శర్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి అదే గ్రామం మాణిక్యారంకు చెందిన తుళ్లూరు పెద్ద అనంతరామయ్య కుమారులు తుళ్లూరు పురుషోత్తం, వీరభద్రం, కుమార్తె భారతరాణిలు 75 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను ఆయన కుమారుడైన రాఘవశర్మకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దివంగత మాధవ శర్మ ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. వేదాలు సంపూర్ణంగా తెలిసిన వ్యక్తిగా, అందరినీ ఆదరించే మాధవ శర్మ వృద్ధాప్య అనారోగ్య రుగ్మతలతో కొంతకాలంగా బాధపడుతూ మృతి చెందారు. మాధవ శర్మ మృతి పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తూ, నివాళులర్పించారు.



## ఆర్ఎంపీల అర్హతకు మించి వైద్యం చేయరాదు

టేకులపల్లి,అక్టోబర్07,ప్రజా జ్యోతి:
మండలంలోని ఆర్ఎంపీలు తమ పరిధికి మించి వైద్యం చేయకూడదని జిల్లా అడిషనల్ వైద్య అధికారి డాక్టర్ సైదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు తమ వద్దకు వచ్చే రోగులకు ఎటువంటి యాంటీబైటిక్స్ గాని ఇంజక్షన్లు,సెలైన్లు ఎక్కించరాదని ఆదేశించారు. రోగికి ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని అంతకు మించి చికిత్స అవసరం అయితే ప్రభుత్వాసుపత్రికి పంపాలని సూచించారు. కుక్క కాటుకు,పాము కాటుకు సులానగర్ పిహెచ్ నందు యాంటీ రేబిస్ వ్యాక్సిన్, యాంటీ స్నేక్ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయి. ఈ వ్యాక్సిని అందుబాటులో నందున్న బాధితులకు వేయించుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఆర్ఎంపీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు,సిహెచ్ఓ పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,ఆర్ఎంపీ లు నటరాజ్, పోటు వెంకటేశ్వర్లు, పొనగంటి ఉపేందర్,పాషా, అన్వేష్, బాలు,వెలదండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము

మహబూబాబాద్,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి: గూగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గావాయి మీద సుప్రీం కోర్టు ఆవరణలో బూటుతో దాడి చేయడం అమానుష చర్య. ఈ ఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన ఘటన కాదు. ఇది రాజ్యాంగం,న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం. భారతదేశానికి దిశా, దశ న్యాయవ్యవస్థ అందించే చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగిందని సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పీడిత శ్రామిక వర్గాలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది. బేషరతుగా అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టు నుండి బహిష్కరించాలి. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో హక్కులను సక్రమంగా అమలు చేయక రాజ్యాంగాన్ని కాలరాస్తూ సనాతన ధర్మాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాయడం శోచనీయం ప్రజాస్వామ్యము రక్షించుకొనుటకు రాజ్యాంగంలో హక్కులు, చట్టములను అమలు కోసం పోరాటం చేయాలని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.



## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయనీయం

తొర్రూరు, అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ): దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై, రాకేష్ కిషోర్ అనే ఒక మతోన్మాద న్యాయవాది నిండు కోర్టులో బూటు విసరడం అత్యంత హేయనీయమైన, దారుణ సంఘటన అని దీనిని యావత్ భారత



ప్రజలు ఖండించి రాజ్యాంగ విలువలను రక్షించుకోవాలని పిలుపునిస్తూ మంగళవారం తొర్రూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ తమ విధులను బహిష్కరించి, కోర్టు నుండి టీచర్స్ కాలనీ వరకు మళ్ళీ కోర్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సదరు సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి – భారత రాజ్యాంగంపై దాడిగా తాము పరిగణిస్తున్నట్లు ఇందుకు కారకుడు ఆ ఒక్క వ్యక్తి మాత్రమే కాదని అతడి వెనకాలా మత ప్రేరేపిత, అసాంఘిక శక్తులు కూడా ఖచ్చితంగా ఉండి ఉంటాయని తాము భావిస్తున్నట్లు తెలుపుతూ, ఆ న్యాయవాది మీదనే కాకుండా వెనక ఉండి నడిపిస్తున్న వ్యక్తులందర్నీ గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు ఎవరూ సాహసించకుండా చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆర్కే ఘనపురం, జనరల సెక్రటరీ అశోక్ మైలపాక, ట్రెసరర్ మాదగాని నాగరాజు, న్యాయవాదులు ప్రవీణ్ రాజు, రఘురాంరెడ్డి,బానోత్ లాలు,బండపల్లి వెంకన్న, మధుసూదన్ వల్లపు, భాస్కర్ జెల్ల, ఎల్లేష్ మిడతపల్లి,శ్రీధర్ పెరుమాండ్ల,వెంకటేశ్వర్లు బాసిపంగు, గౌస్ తలారి, దరావత్ నాగేష్, తాటికొండ కృపావతి, చంద్రయ్య బసనబోయిన, ప్రవీణ్ యాసారపు, సంతోష్ గూగులోత్, కుమార్ బొర్రా,గురువేణు, రమేష్ బంగారు,రాజు గంధం , క్లర్క్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.



# తెగుళ్లను తట్టుకునే విత్తన రకాలను ఎంచుకోవాలి

- లోతైన నల్ల రేగడి నేలలు పత్తి సాగుకు అనుకూలం
- నాంపల్లి మండలంలో 48వేల ఎకరాల్లో పత్తి సాగు
- మండల వ్యవసాయ అధికారి బండారు శివ వెల్లడి



నాంపల్లి,అక్టోబర్,06(ప్రజాజ్యోతి): ప్రస్తుతం నాంపల్లి మండలంలో 48,000 ఎకరాలలో పత్తి సాగులో వుంది. లోతైన నల్ల రేగడి నేలలు ప్రత్తి సాగుకు అనుకూలం. నీటి వసతి గల మధ్యస్థ భూముల్లో కూడా ప్రత్తి పంటను సాగు చేసుకోవచ్చు. ఇసుక నేలలు, మరీ తేలిక పాటి చలక భూములు ప్రత్తి సాగుకు అనుకూలం కావు. ఉదజని సూచిక 6 నుంచి 8 గల భూముల్లో ప్రత్తిని సాగు చేయవచ్చు. కొన్ని రకాల యాజమాన్య పద్ధతులను అనుసరించడం ద్వారా పత్తిలో వచ్చే వ్యాధులను రూపుమాపి పెద్దమొత్తంలో లాభాలను అందుకోవచ్చు .ప్రత్తి సాగులో రైతాంగమంతా కూడా కాయ తొలుచు పురుగులను తట్టుకునే బిటి హైబ్రిడ్లనే వాడుతున్నారు. ఇవన్నీ కూడా ప్రైవేటు కంపెనీలకు చెందిన వంగడాలే. కావున రైతులు తమ ప్రాంతానికి అనువైన వంగడాలను, ఆయా ప్రాంతాలలో వాటి దిగుబడులను మరియు సామర్థ్యాన్ని బట్టి ఎంపిక చేసుకోవాలి. ప్రత్తి సాగు చేయు భీములలో ప్రతీ సంవత్సరం ఎకరాకు 4 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు లేదా ఇతర సేంద్రీయ ఎరువును దుక్కిలో చల్లి కలియదున్నాలి.

సాధారణ / సూటి రకాలను ఎకరాకు 36 కిలోల నత్రజని, 18 కిలోల భాస్వరం,18 కిలోల పొటాష్ ఎరువులను వేయాలి. హైబ్రిడ్ రకాలను ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్ ఎరువులను వేయాలి. ఎక్కువకాలం ప్రత్తి సాగు చేస్తున్న భూముల్లో ప్రత్యేకంగా వేరు తెగుళ్ళు ఆశించే భూముల్లో పంట మార్పిడి చేపట్టడంతో

**పత్తి తెలంగాణా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పండించే ప్రధానమైన పంట. దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రత్తి సాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉండి జాతీయోత్పత్తిలో ముఖ్య భూమిక పోషిస్తున్నదని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రజాజ్యోతి శీర్షికతో మాట్లాడారు.**

పాటు ఎకరాకు 200 కిలోల వేపపిండిని రెండు, మూడు సంవ%ం%త్సరాలు వేయాలి. లేనట్లయితే జింకు, మెగ్నీషియం, బోరాన్ వంటి సూక్ష్మపోషకాల లోపం కనిపిస్తుంది.

### పచ్చ దోమ ..

ఎక్కువ వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది. తొలి దశలో విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి. 30,45 రోజుల్లో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో, 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 75 యస్పీ 1.45 గ్రా. లేదా ఫ్లేనికామిడ్ 0.3 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### పేరు బంక..

వాతావరణంలో, చలి కాలంలో దీని ఉధృతి ఎక్కువగా ఉంటుంది. నివారణకు పంట తొలి దశలో కాండానికి ముందు పూత 30, 45 రొజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తలో మరియు 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తలో పూయాలి. ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లీటరు నీటికి కిలిపి పిచికారి చేయాలి.

### తామర పురుగు..

ఎక్కవగా అక్టోబర్ నుంచి ఫిబ్రవరి మాసం వరకు ప్రత్తిని ఆశిస్తాయి. పంట తొలి దశలో సింథటిక్ పైరిత్రాయిడ్, ఆర్గనోఫాస్పేట్ మందులను విచ్చలవిడిగా పిచికారి చేయకూడదు. కాండానికి ముందు పూత 30, 45 రొజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తలో మరియు 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తలో పూయాలి. లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 75 యస్ పి 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25



మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ, లేదా డైఫెన్ థాయిరాన్ 1.25 గ్రా. లేదా స్పైరోమెసిఫెన్ 1 మి.లీ. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. పిచికారి చేయాలి. వీలైనంత వరకు పై పురుగు మందులతో పాటు వేప సంబంధ మందులను కలిపి పిచికారి చేయాలి.

### ఎర్ర నల్లి..

పైరు, పిందె, కాయ దశలలో బెట్ట పరిస్థితులు ఉన్నప్పుడు ఆశిస్తాయి. పంట తొలి దశలో సింథటిక్ పైరిథ్రాయిడ్, నియో నికోటినాయిడ్ మందులను విచ్చలవిడిగా పిచికారి చేయకూడదు. నీటిలో కరిగే గంధకము 3 గ్రా. లేదా స్పైరోమెసిఫెన్ 1 మి.లీ. లేదా డైకోఫాల్ 5 మి.లీ. లీటరు నీటికి కలుపుకొని మందులను మారుస్తూ పిచికారి చేయాలి

### పిండినల్లి..

ఎక్కువగా ప్రత్తి విత్తనాల ద్వారా.. గాలి, చీమలు, నీటి పారకం, వర్షాలు, పక్షులు, మనుషులు, పశువుల ద్వారా ఒక చోట నుంచి మరొక చోటికి వ్యాపిస్తాయి. దీని నివారణకు ప్రొఫెలోఫాస్ 50 ఈసీ లేదా మిథైల్ పారాథియాన్ 50 ఈసీ. 3 మి.లీ. లేదా ఎసిఫేట్ 2 గ్రా. ం ట్రైటాన్ లేదా సాండోవిట్ లాంటి జిగురు మందులను 1 మి.లీ. చొప్పున లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేటట్లుగా పిచికారి చేయాలి.

### నివారణా చర్యలు:

తెగుళ్లను లేదా కరవును తట్టుకునే విత్తన రకాలను ఎంచుకోవాలి.బలమైన కాడలతో ఉండే రకాలను విత్తుకోవాలి.పుష్పించే దశలో పొడి వాతావరణం ఉండకుండా విత్తే తేదీలను సర్దుబాటు చేసుకోవాలి. మొక్కల మధ్య ఎక్కువ దూరం ఉంచాలి. పుష్పించే దశ తర్వాత సరిగా నీరు పెట్టడం ద్వారా మట్టిలో మంచి తేమ ఉండేలా చూడాలి.అధిక నత్రజని వాడకాన్ని నివారించాలి.దిగుబడి నష్టాలను పూరించేందుకు త్వరగా కోతలు పూర్తిచేయాలి.

పంట కోత తర్వాత పొలాన్ని లోతుగా దున్ని పంట అవశేషాలను పూడ్చిపెట్టాలి.

పొలాన్ని దున్నిన తర్వాత సూర్యరశ్మి సోకేలా కొన్నిరోజులు వదిలిపెట్టాలి.

మూడేండ్ల వరకు వోట్స్, బార్లీ, వరి వంటి పంటలతో పంట మార్పిడి చేయాలి.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల చిచ్చు

– పోటీ చేస్తే చంపుతానని బెదిరింపులు – బైక్ ను ధ్వంసం చేసిన దుండగులు

మల్లాపూర్ అక్టోబర్ 07, ప్రజాజ్యోతి: స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కాంగ్రెస్



ప్రభుత్వం విడుదల చేయడంతో తాజాగా రిజర్వేషన్ల ను ప్రకటించి చిచ్చుపెట్టినట్టు అయింది. వివరాల్లోకి వెళితే మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించింది.ఈ నేపథ్యంలో సర్పంచ్ పోటీలో పలువురు పోటీకి సన్నద్ధం అవుతున్న వారిలో స్థానిక కారోబార్ భరిలో ఉంటాడని తెలియడంతో గుర్తు తెలియని దుండగులు పోటీ చేస్తే చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డట్టు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై నెట్టింట వైరల్ గా మారింది.స్థానిక ఎన్నికలకు పోటీదారులపై దాడులు చేసే అవకాశం ఉందని అభ్యర్థులు భయాందోళనకు లోనవుతున్నారు. గ్రామాల్లో స్థానిక రాజకీయాల్లో రిజర్వేషన్ చిచ్చు రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏకంగా రానున్న ఎన్నికల్లో స్వంతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తికి సంబంధించిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో పాటు, కాగితంపై ఇప్పుడు బండి.. తర్వాత నువ్వే.. నువ్వు నిలబడురా అంటూ బెదిరింపు పదాలను రాసిన భయం గుప్పట్లో అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది. గత మూడు రోజుల క్రితం గ్రామశివారులోని తన వ్యవసాయ తోట వద్ద పని నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్లి రోడ్డు పక్కన ద్విచక్ర వాహనాన్ని నిలిపి ఉంచాడు. సదరు బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు




కొద్ది దూరం తీసుకెళ్లి బండరాళ్లతో కొట్టి ధ్వంసం చేయడంతో పాటు, అక్కడే కాగితంపై ఇప్పుడు బండి తర్వాత నువ్వే.. నువ్వు నిలబడురా అంటూ పదాలను రాసి అక్కడే పడేసినట్లు తెలిపారు. కొద్ది సమయం తర్వాత ద్విచక్రవాహనం కోసం అండెం రాజేష్ గాలించగా, కొద్ది దూరంలో బండిని పడేసారు. స్వతంత్ర అభ్యర్థిపై దాడికి పాల్పడింది వివిధ పార్టీల నాయకుల హస్తం ఉందేమో అనే అనుమానాలు మల్లాపూర్ మండలంలో చర్చకు ఊతం అందిస్తోంది.

# హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ప్రమాద తీవ్రత దృష్ట్యా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. రక్షణ చర్యలు ప్రారంభమైన వెంటనే పోలీసులు, బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని శిథిలాల మధ్య చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు ముగ్గురు వ్యక్తులను సజీవంగా రక్షించగా, గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మంగళవారం సాయంత్రం బార్తిలోని భల్లు వంతెన సమీపంలో ఒక బస్సు వెళుతోంది. దాదాపు 30 మంది ప్రయాణికులు అందులో ఉన్నారు. అకస్మాత్తుగా ఒక కొండ చరియ పగిలిపోవడంతో బస్సుపై శిథిలాలు పడ్డాయి. ప్రయాణికులు అప్రమత్తంగా కేకలు వేశారు. శబ్దం విన్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదం గురించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన వారిని ఘుమార్విన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఝుండుత ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే అధికారుల బృందం సంఘటనా స్థలానికి




చేరుకుంది. ఏకధాటిగా కురుస్తున్న వర్షం కొండ ప్రాంతాన్ని దెబ్బతీసింది. దీనివల్ల ఈ విషాదకరమైన ఘటన జరిగిందని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరకుని జేసీబీ సాయంతో బస్సులోని శిథిలాలను తొలగించారు. గాయపడిన వారిని బస్సు నుంచి బయటకు తీసి అంబులెన్స్‌లో ఘుమర్విన్ ఝుండుట ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఆరుగురు ప్రయాణికులు మరణించగా, మిగిలిన ఎనిమిది మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని సమాచారం. బస్సు నుంచి ముగ్గురు ప్రయాణికులను సురక్షితంగా రక్షించారు. మిగతా వారి గురించి ఇంకా ఎటువంటి సమాచారం అందలేదు. మృతులను గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా బిలాస్‌పూర్ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో, “హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం బాధాకరం. బాధిత కుటుంబాల పట్ల నా హృదయపూర్వక సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ ఘటనపై హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. “బిలాస్‌పూర్ జిల్లాలోని భల్లు వంతెన సమీపంలో జరిగిన ఈ దుర్ఘటన ఎంతో బాధాకరం. ఒక ప్రైవేట్ బస్సు కొండచరియల కింద చిక్కుకుని అనేక మంది ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. రక్షణ చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. పూర్తి యంత్రాంగాన్ని మోహరించాలని అధికారులకు ఆదేశించాను,” అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. “దేవుడు మరణించిన వారి ఆత్మలకు శాంతిని ప్రసాదించాలని, వారి కుటుంబాలకు బలాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం వారితో ఉంటుంది” అని తెలిపారు.

# స్టే ఇవ్వలేం..

మొదటిపేజీ తరువాయి..

నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.



## ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

మొదటిపేజీ తరువాయి..

నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా



సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి‘ అని ఉత్తమ్ అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967